www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 147 శనివారం, ఫిబ్రవరి 21, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400


## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం



2లో

## కర్రెగుట్టలో పేలిన ఐఇడి బాంబు

- జవాన్‌కు తీవ్ర గాయాలు.. హైదరాబాద్‌కు తరలింపు



**ములుగు,ఫిబ్రవరి 20 :** జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పామునూరు సమీ పంలోని కర్రెగుట్టలో జవానులు సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా ఐఈడీ బాంబు పేలి జవానుకు గాయాలయ్యాయి.

మిగతా2లో...

## డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

- ఎపి పోలీస్ అధికారుల తీరుపై మండిపడ్డ సుప్రీం
- నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ఆదేశం



2లో

# ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి



● సాంకేతిక విప్లవంలో ఇదో అంకం ● మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ ● ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి ● హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం ● ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 :** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో

మిగతా2లో...

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

● వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం ● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి




**వాషింగ్టన్,ఫిబ్రవరి 20 :** అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతర వాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న

మిగతా2లో...

# డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

- తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా టెక్నాలజీ
- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 :** ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామ న్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం

మిగతా2లో...

## సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్

# ప్రారంభం

- ● గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి
- ● క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** సీఎం కప్ – 2025 సెకండ్ ఎడిషన్ అట్టహా సంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల

మిగతా2లో...




2లో

## ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

- జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు

## ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

● ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు ● పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి ● దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి ● కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో మంత్రి తుమ్మల



**కామారెడ్డి,ఫిబ్రవరి 20 :** తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖతో పాటు

మిగతా2లో...

## స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

### ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి




**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి

మిగతా2లో...

# హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

- వాస్తవాలకు దగ్గరగా నిధుల కేటాయింపు
- అధికారంలోకి వచ్చి 800 రోజులైనా దిక్కులేదు
- ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,ఫిబ్రవరి 20 :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్ లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం

మిగతా2లో...

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 :** ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరస్పర నిందారోపణలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ ప్రక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్ లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ ప్రక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ ప్రక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపమంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు.

గత పారిశ్రామిక విప్లవాల సమయ ంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరిం చారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు.

ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొ న్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరిం త విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాస్టి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య ప్రక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ౖ÷ళ్లలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

(మొదటి పేజీ తరువాయి)

చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూ.ల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవిలు పాల్గొన్నారు.

# సీఎం కప్ – 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మార్చ్‌తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు.లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు. క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి. ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది. ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడవండి అప్పుడే జీవితం బాగుటుంది. గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు. తెలంగాణ అంతటా క్రీడా స్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వివరించారు. ఆటలను టైం పాస్ గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి.దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని సూచించారు.

# హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20** వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో జరుగుతన్న జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సమగ్ర దర్యాప్తు చేస్తారా లేక..కేసును సిబిఐకి అప్పగించమంటారా అని నిలదీసింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఈకేసును విచారించింది. నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఆనాడు ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు కుమ్మక్కయ్యారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిఫాల్ట్ బెయిల్ వచ్చేలోగా ఛార్జిషీట్ దాఖలు చేశారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అప్పట్లో తప్పుచేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించింది. డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిలదీసింది. కేసు ట్రయల్ కోసం హైకోర్టు సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఆదేశించింది. రోజువారీ విచారణ జరిగిలా చూడాలని పేర్కొంది. మార్చి 31లోపు ప్రత్యేక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని హైకోర్టుకు సూచించింది. హైకోర్టు ఈ కేసులో జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని పేర్కొంది. నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి దర్యాప్తు చేయడం రాకపోతే సీబీఐకి కేసును అప్పగించాల్సి వస్తుందని సీజేఐ హెచ్చరించారు.

# ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్ఐఆకు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.÷ూబోయే ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా అవకాశాల గని.. అపారమైన టాలెంట్ పూల్ మా బలం అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణాలో ఏఐ పరిశోధలు, ఆవిష్కరణలకు ప్రభావశీలమైన టాలెంట్ పూల్ ఉందని తెలిపారు. ఏఐ సమ్మిట్ లో స్వీడన్ వాణిజ్య ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.ఏఐ ఓ గేమ్ ఛేంజర్. దాన్ని మచ్చిక చేసుకోవాలి. మన నైపుణ్యాలకు పదును పెట్టుకుని దానిని నియంత్రణలోకి తెచ్చుకోవాలి.పెట్టుబడులకు తెలంగాణా స్వర్గధామం లాంటిది. కొత్తదనానికి రాష్ట్రం ఎప్పుడూ స్వాగతం పలుకుతూ ఉంటోంది.దీనికి అనుకూలమైన ఎకోసిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేశాం. నిరంతర విద్యుత్తు సరఫరా, స్థిరమైన విధానాలు అమలు చేస్తున్నాం అని వివరించారు.

# ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు.

# కర్రెగుట్టలో పేలిన ఐఇడి బాంబు

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్రెగుట్టల్లోని పామునూరు, జెల్లా గ్రామాల సమీపంలో 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బృందాలు శుక్రవారం సెర్చ్ అపరేషన్ నిర్వహించాయి. ప్రమాదవశాత్తు ఐఈడీ బాంబు పేలి నవజీత్ అనే జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పోలీసు బృందాలు పామూనూరు నుంచి జెల్లా గ్రామానికి రోడ్డు వేసే క్రమంలో 11 ఐఈడీ బాంబులను గుర్తించి నిర్వీర్యం చేశారు. 12 వ బాంబును గుర్తించి నిర్వర్యం చేసే క్రమంలో పేలి ఈ ప్రమాదం జరిగింది. జవాన్ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటినా వెంకటాపురం తరలించి హెలికాప్టర్‌లో మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు.

# కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డకి అస్వస్థత

## - హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులును నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హోరాహోరీగా పోలీస్ క్రీడలు





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 20 (పిపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్–2026 మూడో రోజూ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, జోన్లు, కమిషనరేట్లు, స్పెషల్ ఫోర్సెస్ నుంచి తరలివచ్చిన వందలాది మంది పోలీస్ అథ్లెట్లు తమ క్రీడా నైపుణ్యంతో మైదానాన్ని హోరెత్తించారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ వంటి ప్రధాన విభాగాలతో పాటు గ్రూప్ ఈవెంట్లలోనూ క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా పోటీపడ్డారు. ముఖ్యంగా మహిళా పోలీసులు గణనీయ సంఖ్యలో పాల్గొని, అద్భుత ప్రతిభను కనబరచడం ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడల ద్వారా పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, జట్టు సమన్వయం మెరుగుపడుతుందని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. వివిధ యూనిట్ల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సాగుతున్న ఈ పోటీలు శనివారం ముగియనున్నాయి.

## మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ని కలిసిన కర్క నాగరాజు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 20, (పీపుల్స్ న్యూస్ ) :** ఢిల్లీలో తెలంగాణా భవన్ లో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ని కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్మికుల సమస్యల పై వారిరువురు చర్చించుకున్నారు. అనంతరం వారు ఐ.యన్.టి.యు.సి చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు.

## పోలీస్ భద్రత విభాగం కార్యదర్శి గోపాల్ రెడ్డి మృతి : డిజిపి సంతాపం



**హైదరాబాద్: క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 20, (పీపుల్స్ న్యూస్ )** రాష్ట్ర పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, ప్రస్తుత భద్రత .ఆరోగ్య భద్రత విభాగాల కార్యదర్శి ఆల గోపాల్ రెడ్డి (80) శుక్రవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నానక్‌రామ్‌గూడలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చేరినఏ .గోపాల్ రెడ్డి, అంకితభావంతో పనిచేసి ఐపిఎస్ అధికారిగా ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం గత 20 ఏళ్లుగా భద్రత , ఆరోగ్య భద్రత విభాగాల కార్యదర్శిగా ఆయన సేవలందిస్తున్నారు.గోపాల్ రెడ్డి ఆరోగ్య భద్రత పథకం ద్వారా సిబ్బందికి మెరుగైన వైద్యం అందేలా చూడటంతో పాటు భద్రత స్కీం క్రింద గృహ రుణాలు, పిల్లల విదేశీ విద్య వంటి అంశాల పర్యవేక్షణలో ముఖ్య భూమిక పోషించారు. 80 ఏళ్ల వయసులోనూ, అనారోగ్యం బారిన పడే వరకు ఆయన తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించడం విశేషం. గోపాల్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్న డిజిపి వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

## రిటైర్డ్ భద్రత , ఆరోగ్య భద్రత సెక్రెటరీ ఆల గోపాల్ రెడ్డి అకాల మరణం



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 20, (పీపుల్స్ న్యూస్ )** రిటైర్డ్ భద్రత , ఆరోగ్య భద్రత సెక్రెటరీ ఆల గోపాల్ రెడ్డి అకాల మరణానికి చింతిస్తున్నామని తెలంగాణ పోలీసు అధికారుల సంఘం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగుల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి. ఉదాత్త ఆశయంతో ఏర్పడిన ఆరోగ్య భద్రతను నిజాయితీతో, నిబద్ధతతో నిర్వహించిన గొప్ప అధికారి గోపాల్ రెడ్డి అని అన్నారు. తమ ఆరోగ్యం పట్ల పోలీసులు అర్ధ రాత్రి ఫోన్ చేసినా స్పందించే గొప్ప వ్యక్తి. డీజీపీ తోనూ, ప్రభుత్వం తోనూ, ఆర్థిక శాఖ తోనూ, ఆసుపత్రుల యజమాన్యాలతోనూ సత్సంబంధాలు కలిగిన వ్యక్తి. తన అనుభవాన్నంతా ఆరోగ్య భద్రత భద్రత కోసం ఉపయోగించారన్నారు. గత ఇరవై ఏళ్లుగా, తనకు ఎనభై ఏళ్ళు వచ్చినప్పటికీ, పోలీసు సిబంది కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. పోలీసు వ్యవస్థ కోసం నిరంతరం శ్రమించారన్నారు. . పోలీసు ఉద్యోగిగా తన ప్రస్థానం మొదలు పెట్టి పోలీసు సేవకుడిగా తన జీవితాన్ని ముగించి మాకు కన్నీళ్లు మిగిల్చి వెళ్ళిపోయారని, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని కోరుకుంటూ... క్లిష్ట సమయంలో మమ్మల్ని వదిలి వెళ్ళిపోయిన ఎ.గోపాల్ రెడ్డి కి శోకతప్త హృదయంతో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## సిసిఐ పత్తి పంట కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలి

### .... తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్.






**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి19( పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు మండల కమిటీ సమావేశం మండల ఉపాధ్యక్షుడు బానోతు నారాయణసింగ్ అధ్యక్షతన సమావేశం జరిగింది ములుగు మండల కేంద్రంలో. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూ... ములుగు జిల్లాలో సుమారు 35 వేల ఎకరాలలో పత్తి పంట సాగు అయిందన్నారు. ప్రతి పంట మార్చి మొదటి వారం వరకు పూర్తిగా చేతికి అచ్చే అవకాశం ఉందన్నారు. కావున ములుగు జిల్లాలో సీసీఐ ప్రతి పంట కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. సీసీఐ కొనుగోలు కేంద్రం లేనిచో ములుగు జిల్లా రైతాంగం మద్దతు ధర రాక నష్టపోయే అవకాశం ఉందన్నారు. ములుగు జిల్లా అధికారులు చొరవతో సీసీఐ కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు వాంకుడదు వెంకట్రాం. రమేష్ శ్యాంసుందర్ ఐలయ్య రవీందర్ పాల్గొన్నారు.

## ఇంద్రేశంలో వైభవంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ..







**పటాన్ చెరు, ఫిబ్రవరి 20 (పీపుల్స్ న్యూస్) :** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన.. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం సాయంత్రం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు బండి శంకర్, శివారెడ్డిలను ఘనంగా సత్కరించారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలి

### శాంతి సమావేశంలో ఎసిపి నరేష్ రెడ్డి పిలుపు.








**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 20, (పీపుల్స్ న్యూస్ ) :** శాంతి సామరస్యం, భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం బాలానగర్ పోలీసు స్టేషన్ లో రంజాన్ పండుగను పురస్కరించుకుని బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు అనేవి ఆయా మతాలను ఆచరిస్తున్న సందర్భంగా వచ్చినవి అని అన్నారు. మతాలు వేరైనా మనుషులం అంతా ఒక్కటే అని పేర్కొన్నారు. ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ పండుగలను మంచి స్నేహపూర్వకమైన వాతావరణంలో ఆత్మీయ బంధాలు ముడివేసుకునేలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఏ మతం వారైనా ఆయా మతాల వ్యక్తులు నిర్వహించుకునే పండుగలను తప్పకుండా గౌరవించాలని అప్పుడే నిజమైన మానవతా మనుషులుగా నిలుస్తామని అన్నారు. బాలానగర్ సిఐ నరసింహ రాజు మాట్లాడుతూ బాలానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో త్వరలో జరగబోయే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పవిత్ర రంజాన్ ఉపవాస దినాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే శక్తులు, వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులు కదలికలను ఎవరైనా గమనిస్తే తక్షణమే సమాచారాన్ని డయల్ 100 కు గానీ లేక బాలానగర్ పోలీసులకు గానీ తప్పకుండా తెలియజేయాలని కోరారు. మతాలు ఏవైనా కావచ్చు జరిగే పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకున్నప్పుడే ఆ పండుగకు అర్థం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సక్రమ్, ఎస్.ఐ హాజీ మియా, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంత్ గురు రవిదాస్ బోధనలు స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి










**పటాన్ చెరు, ఫిబ్రవరి 20, (పీపుల్స్ న్యూస్ ) :** సమాజంలో అసమానతలు తొలగించడానికి సంత్ గురు రవిదాస్ చేసిన బోధనలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో గల సంత్ శ్రీ గురు రవిదాస్ దేవాలయంలో ఏర్పాటు చేసిన సంత్ రవి దాసు 649 జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంత్ రవి దాసు బోధనలు సమాజంలో సమానత్వం, ప్రేమను పెంపొందించాయని అన్నారు. కుల రహిత సమాజం, మానవతవాదం కోసం ఆయన చేసిన బోధనలు చిరస్మరణీయమన్నారు.పటాన్చెరు నియోజకవర్గంలో మోచి కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మోచి కులస్తులకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పుష్ప నగేష్, అంజయ్య, పరమేశ్ యాదవ్, ఐలేష్ యాదవ్, మోచి సంఘం రామచంద్రపురం చైర్మన్ దశరథ్, ముఖ్య సలహాదారు నర్సింగ్ రావు, అధ్యక్షులు తానాజీ, శివరాజ్, అంబదాసు, శ్రావణ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అస్వస్థత..
# నిమ్స్‌కు తరలింపు



హైదరాబాద్ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ అస్వస్థతకు గుర య్యారు. వాంతులు, విరేచనాలతో బాధప డుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆ ర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడు తానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులును నిలబెట్టి గెలిపిం చుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవు తున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు ఉంది.

# డిగ్రీ వస్త్రతీవవ లో కొత్త కోర్సులు, ఏవియేషన్ డిఫెన్స్..




హైదరాబాద్ :తెలంగాణలో ఉన్నత విద్యారంగం సరికొత్త మలుపు తిరుగుతోంది. కేవలం సర్టిఫికెట్ల కోసమే కాకుండా, చదువు పూర్తికాగానే నేరుగా ఉద్యోగాల్లో చేరేలా విద్యా వ్యవస్థను సమూ లంగా ప్రక్షాళన చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచి డిగ్రీ, పీజీల్లో అత్యంత డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సంప్రదాయ కోర్సుల కంటే భిన్నంగా, కార్పొరేట్ రంగంలో భారీ డిమాండ్ ఉన్న కోర్సులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించబోతోంది. దీనికి సంబంధించి ప్రైవేటు కళాశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఉన్నత విద్యామండలి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల యాజమాన్యాలు మార్చి 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా కొత్త కోర్సు అనగానే విద్యార్థుల్లో అనేక సందే హాలు ఉంటాయి. వీటిని నివృత్తి చేసేందుకు విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఏ కోర్సును ఎం దుకు ప్రవేశపెడుతున్నాం ఆ కోర్సు పూర్తి చేస్తే ఏయే రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి వంటి వివరాలను వెబ్‌సైట్‌లో పొం దుపరచనున్నారు. దీనివల్ల విద్యార్థులు తమ కెరీర్‌పై స్పష్టమైన అవగాహనతో కోర్సులను ఎంచుకోవచ్చు. బీఏ డిఫెన్స్, సెక్యూరిటీ, పొలి టికల్ సైన్స్. బీకాం ఫిన్‌టెక్ బిజినెస్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, డిజిటల్ మార్కె టింగ్. బీబీఏ ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్, ఏరోస్పేస్ మేనేజ్‌మెంట్; ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ మేనేజ్‌మెంట్; రూరల్ మేనేజ్‌మెంట్.

బీఎస్సీ మల్టీ మీడియా డిజైన్ అండ్ యానిమేషన్; ఫుడ్ సెక్యూరిటీ, ఫుడ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్.

పీజీ ఏవియేషన్ మేనేజ్‌మెంట్; డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్.

# రాయలసీమ ఎక్స్ ప్రెస్ కు హైదరాబాద్ లో కొత్త స్టాప్..




హైదరాబాద్ :హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగాలు చేస్తున్న వారు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు వీలుగా సమీపంలో ఉండే రైల్వే స్టేషన్లలో ప్రధాన రైళ్ల స్టాప్ ల కోసం ఎదురుచూస్తుంటారు. ఇలా పలు రైళ్లకు స్టాపుల కోసం దక్షిణ మధ్య రైల్వే దగ్గర డిమాండ్లు ఇప్పటికే పెండింగ్ లో ఉన్నాయి. వీటిలో ఒక డిమాండ్ కు తాజాగా మోక్షం కలిగింది. రాయలసీమ ఎక్స్ ప్రెస్ హైదరాబాద్ లో ఇలాంటిదే ఓ స్టాప్ ఇస్తూ దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. ఏపీలోని తిరుపతి నుంచి తెలంగాణలోని నిజామాబాద్ మధ్య రాకపోకలు సాగించే రాయలసీమ ఎక్స్ ప్రెస్ కు హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగుల నుంచి చాలా డిమాండ్ ఉంది. ఇందులో భాగంగా బొల్లారం స్టేషన్ లో తమకు స్టాప్ కావాలని వారు ఎప్పటి నుంచో కోరుతున్నారు. దీంతో బొల్లారం స్టేషన్లో రాయలసీమ ఎక్స్ ప్రెస్ కు కొత్తగా ఒక నిమిషం పాటు హాల్ట్ ఇస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అదీ ఇవాళ్టి నుంచే అమల్లోకి వచ్చింది. దీంతో బొల్లారంలో రాయలసీమ ఎక్స్ ప్రెస్ ఎక్కే ఐటీ ఉద్యోగులకు ఊరట దక్కింది. తిరుపతి నుంచి నిజామాబాద్ వెళ్లే రైలు ఉదయం 6.19కు ఇక్కడకు వస్తుంది. అలాగే నిజామాబాద్ నుంచి వచ్చే రైలు సాయంత్రం 4.09కు వస్తుంది.రాయలసీమ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12793/ 12794) తిరుపతి నుండి నిజామాబాద్ మధ్య రోజూ రాకపోకలు సాగిస్తుంది. రాయలసీమ జిల్లాలైన చిత్తూరు, కడప ,అనంతపురం,కర్నూలు మీదుగా వెళ్తూ తెలంగాణలోని హైదరాబాద్, నిజామాబాద్ ను ఇది కలుపుతుంది. 12793 నంబర్ రైలు తిరుపతి నుండి సాయంత్రం 5:30 గంటలకు బయలుదేరి, సికింద్రాబాద్ కు ఉదయం ఉదయం 6:15కి, నిజామాబాద్ కు 9:25కి చేరుతుంది. అలాగే 12794 నంబర్ రైలు నిజామాబాద్ లో మధ్యాహ్నం 2:15 కు బయలుదేరి తిరుపతికి మరుసటి రోజు ఉదయం 6:15కి చేరుకుంటుంది.

## కడియం శ్రీహరి వెన్నుపోటుదారుడు : మాజీ ఎమ్మెల్యే నన్నపనేని విమర్శ





హైదరాబాద్ : కడియం శ్రీహరి అంటే కమిట్మెంట్ కాదని వెన్నుపోటు దారుడని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి చంద్రబాబు నాయుడు వంచన చేరి పదేళ్లు మంత్రి పదవులు అనుభవించాడని ఆరోపించారు. అనంతరం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి ఎంపీ, ఎమ్మెల్సీ, డిప్యూటీ సీఎం పదవులు పొంది చివరకు కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచి రేవంత్ రెడ్డి వద్దకు చేరి బిడ్డను ఎంపీ చేశారని వెల్లడించారు.
క డియం శ్రీహరి లాంటి రాజకీయ కుట్రదారు ఎవరూ లేరని అన్నారు. రాజకీయ అధికారం కోసం ఎన్ని పార్టీలైన మారుస్తారని, ఇక చివరకు మిగిలింది కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. ఫోన్‌లో సిమ్స్ మార్చినట్లు పార్టీలు మార్చడం ఆయనకు అలవాటేనని అన్నారు. డొక్కు స్కూటర్ మీద వచ్చిన కడియం శ్రీహరికిభూములు,పెట్రోల్ బంక్, ఇండ్లు ఎక్కడి నుంచి వచ్చాయో వెల్లడించాలని డిమాండ్ చేశారు. నాడు అనేక మంది దళితులను ఎన్ కౌంటర్ చేయించారని పేర్కొన్నారు.కడియం శ్రీహరికి ఇజ్జత్ ఉంటే బీఆర్ఎస్ బీ ఫామ్‌పై గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కడియం కుట్రలు తెలిసి కేసీఆర్ రెండవ సారి మంత్రి పదవి ఇవ్వలేదని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు జాతిపిత ఇచ్చారని వెల్లడించారు. కేసీఆర్ కాళ్లు కడిగి నెత్తిన చల్లుకున్నా కడియం శ్రీహరికి మోక్షం రాదని , అవాక్కులు చెవాక్కులు పేల్చినకడియం శ్రీహరి కేసీఆర్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు : మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్ : స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుఅన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు.తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు.. మత్స్యావతారంలో దర్శనమిచ్చిన స్వామివారు



యాదాద్రి భువనగిరి : మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు. దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీం కోర్టు.. ఎమ్మెల్సీ అనంతబాబు కేసులో పోలీసుల వైఖరిపై ఆగ్రహం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ హత్య కేసు పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు కుమ్మక్కయ్యారని ఆరోపించింది. డ్రైవర్ హత్యకేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ ధర్మాసనం కేసును విచారించింది.అప్పట్లో తప్పుచేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని , డీజీపీ, ఎస్పీలు ఎం చేస్తున్నారని నిలదీసింది. నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నంట్లుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టులను ఆదేశించింది.

కేసు ట్రయల్ కోసం హైకోర్టు సీనియర్ న్యాయాధికారిని నియమించి రోజువారీ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మార్చి 31లోగా ప్రత్యేక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని , హైకోర్టు ఈ కేసులో జోక్యం చేసుకుని ఆటంకాలు సృష్టించవద్దని సూచించింది. తదుపరి దర్యాప్తు చేయడం రాకపోతే కేసును సీబీఐకి అప్పగించాల్సి వస్తుందని హెచ్చరించింది.

## వైఎస్ జగన్‌ను కలిసిన అంబటి రాంబాబు.. ప్రజాపోరాటాన్ని కొనసాగించాలని సూచన



**అమరావతి :** ఇటీవలే జైలు నుంచి బెయిల్ పై విడుదలైన మాజీ మంత్రి అంబటి రాంబాబు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో కలుసుకొని పలు విషయాలు చర్చించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులకు ఆందోళన చెందొద్దు అని ఎన్ని కేసులు పెట్టినా చట్టపరంగా ఎదుర్కొందామని భరోసానిచ్చారు. ప్రజా పోరాటం కొనసాగించాలని సూచించారు.కొంతమంది పోలీస అధికారుల తీరును జగన్ తప్పు పట్టారు. టీడీపీ రౌడీయిజానికి బెదరకుండా ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఆయన వెంట మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, తదితరులు ఉన్నారు.

## పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధుల జమ ముహూర్తం



రైతులకు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బిగ్ అప్డేట్. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ తో పాటుగా ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. 22వ విడత పీఎం కిసాన్ తో పాటుగా మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, అంతకు ముందే రైతులకు కీలక సూచన చేసింది. ఇప్పటికే పలు మార్లు సూచించినా.. ఇంకా కొందరు రైతులు ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేయలేదు. ఈ సారి పూర్తి చేసిన వారికే నిధులు అందుతాయని చెబుతున్నారు.కేంద్రం ప్రతీ ఏటా మూడు విడతలుగా అందిస్తున్న పీఎం కిసాన్ 22వ విడత నిధుల విడుదల పైన ఒక నిర్ణయానికి వచ్చింది. నవంబర్ 19న 21వ విడత నిధులను ప్రధాని విడుదల చేసారు. కాగా.. ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం కిసాన్ తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తోంది. ఈ రెండు పథకాల నిధులు ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో రూ 14 వేలు ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. కాగా, 22వ విడత నిధులను తొలుత సంక్రాంతి సమయంలోనే విడుదల చేస్తారని భావించారు. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ నెల 24వ తేదీన ఈ నిధులను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం ద్వారా దేశంలో 11 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా నిధులు అందించారు.లెక్కలతో సిద్దమైన ప్రభుత్వంకాగా, ఏపీలో కూటమి ప్రభుత్వం పీఎం కిసాన్ తో కలిపి తాము ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం అమలుకు నిర్ణయించింది. ఈ మేరకు తొలి విడతగా పీఎం కిసాన్ తో కలిపి రెండు విడతల్లో చేసింది.

# పల్నాడు, జన్మభూమి, సింహాద్రి ఎక్స్ ప్రెస్ ల ప్రయాణీకులకు బిగ్ అలర్ట్, కీలక మార్పు



**అమరావతి :**రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఎక్స్ ప్రెస్ రైళ్ల ప్రయాణీకుల కోసం కొత్త సౌకర్యం కల్పించింది. రద్దీ వేళల్లో రిజర్వేషన్ దక్కని ప్రయాణీకులకు వెసులుబాటు కలిగించేలా తాజా నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజుల క్రితం రైల్వే రిజర్వేషన్ ఛార్ట్ వేళల్లో మార్పులు చేసిన రైల్వే శాఖ.. ఇప్పుడు ఈ ప్రధాన ఎక్స్ ప్రెస్ లో ప్రయాణీకులకు అందుబాటులో ఉండే విధంగా కొత్తగా కరెంట్ బుకింగ్ సౌకర్యం పైన నిర్ణయం తీసుకుంది. దీంతో పాటుగా ఈ రైళ్లల్లో తత్కాల్ కోటాను సవరించినట్లు అధికారులు వెల్లడించారు.రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణించే పలు ప్రధాన ఎక్స్ ప్రెస్ రైళ్లకు సంబంధించి కీలక అప్డేట్ అందింది. ఈ రైళ్లకు కరెంట్ బుకింగ్ సౌకర్యాన్ని రైల్వే అందుబాటులోకి తీసుకొచ్చింది. 12747 గుంటూరు - వికారా బాద్ పల్నాడు ఎక్స్ ప్రెస్ కు నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, సనత్ నగర్, లింగపల్లిలో కరెంట్ బుకింగ్ సౌకర్యాన్ని ఏప్రిల్ 2 నుంచి అమలు చేయనుంది. అదే విధంగా 12748 వికారాబాద్ - గుంటూరు పల్నాడు ఎక్స్ ప్రెస్ కు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లిలో కరెంట్ బుకింగ్ అమలు చేసేందుకు నిర్ణయించింది. అదే విధంగా తల్కాల్, ప్రీమియం తత్కాల్ కోటాలను కూడా సవరించింది. కాగా, సింహాద్రి..జన్మభూమి..గోల్కొండ.. వయా వరంగల్ ఇంటర్ సిటీ, ఛత్రపతి శంభాజీ నగర్ - గుంటూరు ఎక్స్ ప్రెస్ రైళ్లకు ఇదే విధంగా కరెంట్ రిజర్వేషన్ అందుబాటులోకి తీసుకొస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ తాజా నిర్ణయం ద్వారా ఈ రైళ్లు బయలు దేరటానికి గంట ముందు కూడా మిగిలిపోయిన టికెట్ లు బుకింగ్ లోకి వస్తాయని వెల్లడించారు. అదే విధంగా ఇప్పుడు'కరెంట్ టికెట్ సిస్టమ్' పేరుతో రైలు కొద్ది మంది ప్రయాణీకులు అనివార్య కారణాలతో చివరి నిమిషంలో టికెట్ క్యాన్సిల్ చేసుకుంటారు. కాగా, రిజర్వేషన్ ఛార్ట్ పైన రైల్వే శాఖ తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రయాణీకు లకు ప్రయోజన కరంగా మారింది. ఈ కొత్త సౌకర్యం ప్రకారం ప్రయాణికులు రైలు ప్రయాణ సమయానికి ముందు ఉంటుంది.

## హోం మంత్రి అనిత ఇలాకాలో మరో కొత్త ఎయిర్పోర్ట్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ఏవియేషన్ మినిస్టర్ గా కింజరపు రామ్మోహన్ నాయుడు ఉండడంతో ఏపీ రాష్ట్రానికి రెక్కలు వచ్చా యి. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్య కేంద్రాలలో కొత్త విమానా శ్రయా లకు కీలక అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం రాష్ట్ర వ్యాప్తంగా 9 కొత్త విమానాశ్రయాలను ప్రతిపా దించగా, మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ విమానాశ్రయాలను ఏర్పాటు చేయడానికి తన వంతుగా కృషి చేస్తున్నారు.కాకినాడ జిల్లాలో ఎయిర్ పోర్ట్ ప్రతిపాదనఏపీలో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనలు ఉన్నాయి. ఇప్పటికే కొన్ని టికి భూసేకరణ టెండర్లు మరికొన్నింటికి సర్వే పనులు కొన సాగు తున్నాయి. ఇక ఈ ప్రణాళికలో భాగంగా కాకినాడ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ప్లాన్ చేశారు. మొదట కాకినాడ జిల్లాలోని అన్నవరం తుని మధ్య గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్ నిర్మించాలని ప్రభుత్వం భావించినప్పటికీ, రైతులు వ్యతిరే కించడంతో పాటు సాంకేతిక సమస్యల వల్ల ఆ ప్లాన్ లో మార్పు వచ్చింది.అక్కడ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి డీపీఆర్ఆ తర్వాత అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నక్కపల్లి మధ్యలో గోపాలపట్నం వద్ద ఎయిర్పోర్టును నిర్మించాలని భావించినా, ఆ ప్రతిపాదనను కూడా పక్కన పెట్టారు. అయితే ఇటీవల మళ్ళీ ఎయిర్పోర్ట్స్ పైన జరిగిన చర్చలో తుని అన్నవరం మధ్య ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కావలసిన డి పి ఆర్ సిద్ధమవుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

కాకినాడ సమీపంలో ఎయిర్ పోర్ట్ అవసరం ఇందుకేకాకినాడ తో పాటు ఉప్పాడ అనకాపల్లిలోని నక్కపల్లి లో పెద్ద పెద్ద పరిశ్రమలు వస్తున్న కారణంగా ఎయిర్పోర్ట్ అవసరం ఉందని, అవుతున్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబుకు సుప్రీం షాక్-పోలీసులూ కుమ్మక్కు..





**అమరావతి :** ఏపీలో సొంతకారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుఇవాళ సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో ఆయనపై దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా పోలీసులు అనంతబాబుతో కుమ్మక్కయ్యారని ఆరోపించింది. అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సదరు పోలీసులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీసింది.వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్న ఈ హత్య కేసులో ఆయన పాత్రపై తగిన ఆధారాలు ఉన్నా పోలీసులు ఆయనతో కుమ్మక్కై డిఫాల్ట్ బెయిల్ వచ్చేలా ఛార్జిషీట్ దాఖలు చేయడంపై సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర అభ్యంతరం తెలిపింది. అప్పట్లో పోలీసులు ఆయనతో కుమ్మక్కైనట్లు అర్థమవుతోందని వ్యాఖ్యానించింది. అప్పట్లో తప్పు చేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ధర్మాసనం నిలదీసింది. డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని అడిగింది. దర్యాప్తు చేయడం రాకపోతే సీబీఐకి ఈ కేసు అప్పగించాల్సి వస్తుందని హెచ్చరి ంచింది. అనంతబాబు కేసులో ప్రస్తుతం ట్రయల్ కోర్టులో జరుగుతున్న విచారణను రోజువారీ జరిగేలా చూడాలని ఏపీ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసు విచారణకు మార్చి 31లోగా సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఆదేశించింది. అలాగే హైకోర్టును ఈ కేసును స్వయంగా పర్య వేక్షించాలని, అలాగే ఈ కేసు విచారణకు అడ్డంకులు కలిగించవద్దని తెలిపింది. పరిస్థితి చూస్తుంటే ఇప్పటికీ పోలీసులు, నిందితుడు చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నట్లు ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీలపై ఛైర్మన్ సంచలన నిర్ణయం..



**అమరావతి :** ఏపీలో శాసన మండలి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రస్తుతం కొనసాగు తున్నా యి. తొలి రోజు గవర్నర్ ప్రసంగానికి కొంత సేపు హాజరైన వైసీపీ.. తరువాత గైర్హాజరు అవు తోంది. మండలిలో వైసీపీ- కూటమి ప్రభుత్వం ప్రస్తుతం హోరా హోరీ కొనసాగుతోంది. ఇం దాపూర్ డెయిరీ పైన చర్చ జరగాలని వైసీపీ పట్టు బడుతున్న వేళ ఈ రోజు అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇదే సమయంలో వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల విషయంలో మండలి ఛైర్మన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీకి చెందిన పలువురు ముఖ్య నేతలు పార్టీ వీడి కూటమి పార్టీల్లో చేరారు. రాజ్యసభ సభ్యుల నుంచి ఎమ్మెల్సీల వరకు రాజీనామాలు చేసారు. వైసీపీ నుంచి మండలిలో సభ్యులుగా కొనసా గుతున్న ఆరుగురు రాజీనామాలు చేసారు. తమ రాజీనామాలు ఆమోదించాలని గతంలోనే ఛైర్మన్ ను కోరారు. కాగా.. ఇప్పుడు వారికి ఛైర్మన్ నోటీసులు జారీ చేసారు. కల్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, మర్రి రాజశేఖర్?కు నోటీసులు జారీ చేసిన ఛైర్మన్ ఈ నెల 25న విచారణకు రావాలని సూచించారు.

అదే విధంగా రాజీనామా చేసిన రో ఎమ్మెల్సీ జయమంగళం వెంకట రమణకు ఈ నెల 25న విచారణకు రావాలని నోటీసులు జారీ అయ్యా యి. అటు శాసనసభలో 11 స్థానాలకే పరిమితం అయిన వైసీపీ.. ఇప్పుడు మండలిలో ఆధిక్యంలో ఉంది. కాగా.. ఆరు గురు సభ్యుల రాజీనామా పైన మండలి ఛైర్మన్ తీసుకునే నిర్ణ యం ఆధారంగా వీరి భవితవ్యం ఏంటనేది స్పష్టత రానుంది.

కాగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన పలువురు ఎమ్మెల్సీలు శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిశారు. రాజీనామా అంశంపై ఆరుగురు ఎమ్మెల్సీలు వివరణ ఇచ్చారు. తమ రాజీనామాను ఆమోదించాలని మండలి చైర్మన్‌ను ఎమ్మెల్సీలు కోరారు. ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, కళ్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్‌తో పాటు జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత.. చైర్మన్ ను కలిసిన వారిలో ఉన్నారు. తాము స్వచ్ఛందంగా రాజీనామా చేసామని స్పష్టం చేసారు. ఎవరి ప్రోద్భలంతోనైనా, లేక ప్రలోభాలకు లోనై రాజీనామాలు చేశారా అని ఎమ్మెల్సీలను మండలి చైర్మన్ ప్రశ్నించారు. పదవీకాలం తక్కువే ఉన్నందున ఎమ్మెల్సీలు కొనసాగవచ్చు కదా అని సూచించారు.రాజీనామా ఉపసంహరణ పునరాలోచన ఏమైనా ఉందా అని ఎమ్మెల్సీలను చైర్మన్ రాజు అడిగారు. ఇప్పటికీ అదే మాటకు కట్టుబడి ఉన్నామని ఇంకా ఎన్నిసార్లు అడిగినా తమది ఇదే సమా ధానమని వారు స్పష్టం చేశారు. 2024 ఆగస్టులో ఈ ఎమ్మెల్సీలు రాజీనామా చేసారు. ఇప్పుడు, ఛైర్మన్ వారికి నోటీసులు ఇవ్వటంతో.. వారి వివరణ తీసుకున్న తరువాత రాజీనామాల పైన తన నిర్ణయం ప్రకటించనున్నారు. దీంతో.. ఛైర్మన్ నిర్ణయం ఏంటనేది మారుతోంది.

శనివారం,
ఫిబ్రవరి 21, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ముడా కేసులో సీఎం సిద్ధరామయ్యపై పిటిషన్ వేసిన.. సామాజిక కార్యకర్త అరెస్ట్





**బెంగళూరు:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపు కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై పిటిషన్ దాఖలు చేసి వాదించిన సామాజిక కార్యకర్త చిక్కుల్లో పడ్డాడు. స్నేహమయి కృష్ణను బెంగళూరు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఆయన అరెస్ట్ కారణాలు తెలియలేదు. సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, కొంతమంది సహచరులు మైసూరులోని నివాస స్థలాల కేటాయింపులో అవకతవకలకు పాల్పడినట్లు కృష్ణ ఆరోపించాడు. కేసారే గ్రామంలో వివాదాస్పద భూమికి బదులుగా పరిహార ప్లాట్లను పార్వతికి కేటాయించడం, ఆ భూమి హక్కు చట్టబద్ధతను అతడు ప్రశ్నించాడు. ఈ కేయింపుల వల్ల రాష్ట్ర ఖజానాకు ఆర్థిక నష్టం కలిగించిందని ఫిర్యాదు చేశాడు. కాగా, కృష్ణ ఆరోపణలు, ఫిర్యాదులపై లోకాయుక్తతో పాటు పలు చట్టబద్ధ సంస్థలు దర్యాప్తు చేశాయి. అయితే లోకాయుక్త ఈ కేసును ముగించడాన్ని సవాల్ చేస్తూ ప్రత్యేక కోర్టును అతడు ఆశ్రయించాడు. ఈ ఏడాది జనవరిలో కృష్ణ పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. సిద్ధరామయ్య, ఇతరులపై దర్యాప్తు కొనసాగడానికి తగిన ఆధారాలు లేవన్న లోకాయుక్త తీర్పును సమర్థించింది. మరోవైపు రిటైర్డ్ న్యాయమూర్తి పీఎన్ దేశాయ్ నేతృత్వంలోని కమిషన్ కూడా విధానపరమైన అవకతవకలకు కారణమైన కొంతమంది అధికారులపై మాత్రమే చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. కర్ణాటక మంత్రివర్గం ఈ నివేదికను ఆమోదించింది. దీంతో సీఎం సిద్ధరామయ్య, ఆయన కుటుంబానికి లోకాయుక్త, కమిషన్ విచారణల నుంచి ఉపశమనం లభించింది. అయినప్పటికీ సామాజిక కార్యకర్త కృష్ణ తన న్యాయ పోరాటాన్ని ఆపలేదు. ముడా కేసు విచారణలో లోకాయుక్త అధికారులు లంచం తీసుకున్నట్లు తాజాగా ఆరోపించాడు.

# 'సర్'పై సీఈసీ, బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం.. కీలక ఆదేశాలిచ్చిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్‌లో 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని పశ్చిమ బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'సర్' నిలిపివేయాలని, దీనిద్వారా తమ రాష్ట్రంలోని ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం విమర్శించింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) తీరుపై సీఎం మమత మండిపడ్డారు. దీంతో సీఈసీ, మమతా బెనర్జీ ప్రభుత్వానికి మధ్య వివాదం మొదలైంది. అదిప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. 'సర్'ను పర్యవేక్షించేందుకు జిల్లా జడ్జి లేదా జిల్లా మాజీ జడ్జి స్థాయి అధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టుకు సూచించింది. ఇకపై సీఈసీ, ప్రభుత్వం మధ్య వచ్చే వివాదాలు, సమస్యల్ని ఈ అధికారులే పర్యవేక్షిస్తారని కోర్టు వెల్లడించింది. ఈ విషయంలో తమకు ఇంకో ఆప్షన్ లేదని కోర్టు అభిప్రాయపడింది. కోల్‌కతా హైకోర్టు చీఫ్ జస్టిస్.. ఈ అధికారుల నియామకం చేపట్టాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ వివాదంపై మమతా బెనర్జీ ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలి ఆధ్వ ర్యంలోని బెంచ్ విచారణ జరిపి కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభు త్వానికి మధ్య వివాదం చెలరేగడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. గ్రూప్ బీ ఆఫీసర్లను తమ కోసం పనిచేసే ఎలక్టోరల్ రిజిష్టర్ ఆఫీసర్స్ (ఈఆర్వో)లుగా కేటాయిస్తూ మమతా బెనర్జీ ప్రభుత్వం సీఈసీ వ్యతిరేకించింది.

# టీ కోసం అన్నను నిద్ర లేపిన తమ్ముడు.. గొడవ జరుగడంతో అన్నను హత్య





**లక్నో:** ఒక వ్యక్తి టీ కోసం అన్నను నిద్ర లేపాడు. అతడు ఆగ్రహించడంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో అన్నను గొడ్డలితో నరికి తమ్ముడు హత్య చేశాడు. ఇంటి ఆవరణలో గొయ్యి తవ్వి మృతదేహాన్ని పాతిపెట్టాడు. ఆ తర్వాత అన్న కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు చివరకు అతడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 10న ముసరిబ్ బేగ్ తల్లి బంధువుల ఇంటికి వెళ్లింది. ఇంట్లో ఉన్న అతడు టీ తాగాలని భావించాడు. దీని కోసం నిద్రిస్తున్న అన్న తారిఖ్ బేగ్ గది తలుపు గట్టిగా తట్టాడు. కాగా, నిద్రకు భంగం కలిగించిన తమ్ముడు ముసరిబ్‌పై అన్న తారిఖ్ అరిచాడు. దీంతో అన్నాదమ్ముల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన తమ్ముడు ముసరిబ్ గొడ్డలితో అన్న తలపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తారిఖ్ అక్కడికక్కడే మరణించాడు. అనంతరం ముసరిబ్ ఇంటి ఆవరణలో ఆరు అడుగుల లోతు గొయ్యి తవ్వాడు. అన్న మృతదేహాన్ని అందులో పాతిపెట్టాడు. ఆ చోటును ఇటుకలతో కప్పాడు. దానిపై కూలర్ ఉంచాడు. మరోవైపు తన నేరాన్ని కప్పిపుచ్చేందుకు ముసరిబ్ ప్రయత్నించాడు. కొన్ని రోజుల తర్వాత అన్న తారిఖ్ కనిపించడంలేదని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే ముసరిబ్ ప్రవర్తనపై మేనమామకు అనుమానం కలిగింది. దీంతో పోలీసులకు అతడు సమాచారం ఇచ్చాడు. ఈ నేపథ్యంలో ముసరిబ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అన్నను చంపి మృతదేహాన్ని పాతిపెట్టినట్లు అతడు అంగీకరించాడని పోలీస్ అధికారి తెలిపారు.

# పెళ్లిలో అరిచిన వధువు పెంపుడు కుక్క.. గొడవ జరిగి ఆగిపోయిన లవ్ మ్యారేజ్





**ఉత్తర ప్రదేశ్:** ఉత్తర ప్రదేశ్‌లోని ఫతేపూర్ పరిధిలో విచిత్ర ఘటన జరిగింది. పెళ్లి వేడుకలో వధువు పెంపుడు కుక్క అరుపు ఆ పెళ్లి ఆగిపోయేందుకు కారణమైంది. అందులోనూ అది లవ్ మ్యారేజ్. పెంపుడు కుక్క అరుపు వధువు, వరుడు తరఫు బంధువుల మధ్య ఘర్షణకు దారితీసి చివరకు పెళ్లి రద్దైంది. ఈ ఘటన ఈ నెల 18, బుధవారం జరిగింది. ఫతేపూర్‌కు చెందిన ఒక యువతి, ప్రయాగ్‌రాజ్‌కు చెందిన మరో యువకుడు రెండేళ్లుగా ప్రేమించుకున్నారు. దీంతో ఇద్దరూ గత నెలలో ఆర్య సమాజ్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు.

తర్వాత ఈ విషయం తెలిసి, రెండు కుటుంబాల వాళ్లు పెళ్లికి అంగీకరించారు. ఈ నెల 18న వారి పెళ్లిని ఇరుకుటుంబాల మధ్య గ్రాండ్‌గా జరపాలని నిశ్చయించారు. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పెళ్లి వేడుక కోసం వరుడి కుటుంబం, బంధువులు ఫతేపూర్ చేరుకున్నారు. పెళ్లి వేడుక ప్రారంభమైంది. వధూవరుడు ఇద్దరూ దండలు మార్చుకున్నారు. అయితే, అప్పుడే ఆ మండపం పక్కనే ఉన్న పెంపుడు కుక్క గట్టిగా అరవడం ప్రారంభించింది. దీంతో ఆ కుక్క దగ్గర ఉన్న వరుడి తరఫు బంధువు ఒకరు దాన్ని కాలితో తన్నాడు. ఇది చూసిన వధువుకు కోపం వచ్చింది. తను పెంచుకునే కుక్కను అలా తన్నినందుకు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో వరుడు తరఫు బంధువులు కూడా స్పందించారు. ఆ కుక్క అరుపు, తన్నడం వంటి విషయాల్లో ఇరువైపులా వాగ్వాదం జరిగింది. ఇది కాస్తా పెద్ద ఘర్షణకు దారితీసింది. వధువు తరఫు బంధువులు, వరుడి తరఫు బంధువులు ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది. ఈ ఘటనలో ఇరువైపులా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. వధువుకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను అదుపు చేశారు. తర్వాత ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో పెళ్లిని రద్దు చేసుకుంటున్నట్లు వధువు తరఫు కుటుంబం తెలిపింది. అయితే, పోలీసులు రెండు కుటుంబాల సాధ్యపడలేదు.

# రూ.15 లక్షల విలువైన నగలు పొరపాటున పారవేత.. తిరిగి ఇచ్చిన స్ర్కాప్ డీలర్




**చండీగఢ్:** ఒక కుటుంబం రూ.15 లక్షల విలువైన నగల బాక్స్‌ను పాత వస్తువుల్లో దాచింది. ఇంటి శుభ్రం నేపథ్యంలో పాత వస్తువులను స్ర్కాప్ డీలర్‌కు అమ్మారు. అందులో ఉన్న నగల బాక్స్ కూడా పాత వస్తువులతో పాటు స్ర్కాప్ డీలర్ తీసుకుపోయాడు. అయితే ఆరు నెలల తర్వాత బయటపడిన ఆ నగల పెట్టె ఆ కుటుంబానికి తిరిగి దక్కింది. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. 2025 జనవరిలో అశోక్ శర్మ కుటుంబం ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాకు వెళ్లింది. ఈ నేపథ్యంలో దొంగల భయం వల్ల ఇంట్లో ఉన్న రూ.15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను పాత పెట్టెలో ప్యాక్ చేశారు. పాత వస్తువులు ఉన్న సంచిలో దానిని దాచారుకాగా, కుంభమేళా నుంచి తిరిగి వచ్చిన తర్వాత దాచిన నగల గురించి ఆ కుటుంబం మరిచిపోయింది. పది నెలల తర్వాత అక్టోబర్‌లో దీపావళి సందర్భంగా ఇంటిని శుభ్రం చేశారు. ఈ నేపథ్యంలో ఇంట్లోని పాత వస్తువులను స్ర్కాప్ డీలర్‌కు అమ్మారు. దీంతో పాత వస్తువుల సంచిలో దాచిన నగల బాక్స్‌ను కూడా వాటితోపాటు స్ర్కాప్ డీలర్ పట్టుకుపోయాడు. మరోవైపు దీపావళి రోజున పూజ సందర్భంగా బంగారు ఆభరణాలను పాత వస్తువుల్లో దాచినట్లు ఆ కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. అయితే పొరపాటున ఆ నగల బాక్స్‌ను పాత వస్తువులతో కలిపి స్ర్కాప్ డీలర్‌కు ఇచ్చేసినట్లు తెలుసుకున్నారు. స్ర్కాప్ డీలర్ హాజీ అక్తర్ ఖాన్ షాపు వద్దకు అశోక్ శర్మ వెళ్లాడు. నగలు దాచిన పాత పెట్టె గురించి చెప్పి అక్కడ అంతా వెతికాడు. కనిపించకపోవడంతో ఆ కుటుంబ సభ్యులు తీవ్ర నిరాశ చెందారు. ఆ బంగారు నగలపై వారు ఆశ వదులుకున్నారు. అయితే ఆరు నెలల తర్వాత బంగారు నగలు దాచిన పాత పెట్టెను హాజీ అక్తర్ ఖాన్ తన స్ర్కాప్ షాప్‌లో గుర్తించాడు. దాని కోసం అశోక్ శర్మ తన షాపు వద్దకు వచ్చిన సంగతిని గుర్తు చేసుకున్నాడు. దీంతో తన నిజాయితీని చాటుకున్నాడు. ఏసీపీ జితేష్ మల్హోత్రా సమక్షంలో రూ. 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను అశోక్ శర్మ కుటుంబానికి అప్పగించాడు. లక్షల విలువైన బంగారు నగలను సొంతం చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఎంతో నిజాయితీగా తిరిగి ఇచ్చిన హాజీ అక్తర్ ఖాన్‌ను అందరూ ప్రశంసించారు.

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ప్యాక్స్ సిలికా ఒప్పందంపై భారత్ సంతకం




**న్యూఢిల్లీ:** అమెరికాకు చెందిన ప్యాక్స్ సిలికా ఇవాళ భారత్ ఒప్పందం కుదుర్చుకున్నది. ప్యాక్స్ సిలికా డిక్లరేషన్‌పై రెండు దేశాలు సంతకాలు చేశాయి. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో రెండు దేశాలు ఈ వ్యూహాత్మక ఒప్పందంపై సంతకాలు చేశాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, అమెరికా ప్రతినిధి సెర్గియో గోర్ సమక్షంలో ఈ డిక్లరేషన్‌పై సంతకం చేశారు. అమెరికా ఆర్థిక వ్యవహారాల మంత్రి జాకబ్ హెల్‌బర్గ్ కూడా పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌పై నమ్మకం కలిగే రీతిలో ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారని, మన ఐటీ సామర్థ్యాన్ని, ట్యాలెంట్‌ను ప్రపంచ దేశాలు విశ్వసిస్తున్నాయని, మన విదేశీ విధానం కూడా అందరిలో నమ్మకం కలిగిస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ల సరఫరా, ఉత్పత్తి, చిప్ డిజైన్ అన్నీ ప్యాక్స్ సిలికాలో భాగస్వామ్యం అవుతాయని మంత్రి అన్నారు. భారతీయ ఇంజినీర్లు అడ్వాన్స్‌డ్ నానోమీటర్ చిప్‌లను డిజైన్ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల పరిశ్రమలకు సుమారు పది లక్షల మంది నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్ అవసరం ఉంటుందన్నారు. అయితే ఆ స్థాయికి అవసరమైన వర్క్‌ఫోర్స్‌ను ఇండియా అందిస్తుందన్నారు. ప్యాక్స్ సిలికా గ్రూపును గత ఏడాది డిసెంబర్‌లో అమెరికా లాంచ్ చేసింది. దీంట్లో కొన్ని కీలకమైన టెక్నాలజీ భాగస్వామ్యులు ఉన్నారు. ప్యాక్స్ సిలికా బృందంలో జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, నెదర్లాండ్స్, యూకే, ఇజ్రాయిల్, యూఏఈ, ఆస్ట్రేలియా దేశాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన, ఇన్నోవేటివ్ సిలికాన్, కృత్రిమ మేధ వ్యవస్థను రూపొందించే ఉద్దేశంతో ప్యాక్స్ సిలికా మొదలుపెట్టారు.

# ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ హల్‌చల్.. అమెరికాతో ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా షర్ట్స్ విప్పి నిరసన




**ఢిల్లీ :** వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ నేతలు గందరగోళం సృష్టించారు. సదస్సు జరుగుతున్న వేదిక వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఆందోళన చేశారు. ఇండియా-యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా నిరసనలో భాగంగా కాంగ్రెస్ యువ నాయకులు ఈ పని చేశారు. ఈ ఘటన శుక్రవారం ఉదయం జరిగింది. సదస్సులోని ఒక వేదిక వద్దకు చేరుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానికి వ్యతిరేకంగా గట్టిగా నినాదాలు చేశారు. ఇండియా-యూఎస్ డీల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా అందరూ తమ షర్ట్స్ విప్పి నిరసన తెలిపారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. నిర్భయంతో తమ కార్యకర్తలు నిరసన ఆరోపించింది.

# చియా విత్తనాలను తింటున్నారా.. అయితే ఈ విషయాలను



ప్రస్తుత కాలంలో అపారమైన ప్రజాదారణ పొందిన గింజల్లో చియా విత్తనాలు ఒకటి. వీటి వాడకం ప్రస్తుత కాలంలో ఎక్కువైందని చెప్పవచ్చు. చియా గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వీటిలో అధిక ంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయప డుతుంది. వీటిని తీసుకోవడం వల్ల శక్తి స్థాయిలు రోజంతా సమతుల్యంగా నిర్వహించబడతాయి. చియా గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఇవి అందరికీ ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ బీపీ తక్కువ ఉన్నవారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.బీపీ తక్కువగా ఉంటే..దాదాపుగా చియా విత్తనాలు అందరికీ సురక్షితం అయినప్పటికీ తక్కువ బీపీ ( హైపోటెన్షన్) ఉన్న వారు ఈ విత్తనాలను తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వీటిలో ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి బీపీని స్వల్పంగా తగ్గిస్తాయి. తక్కువ బీపీ ఉన్నవారు వీటిని తీసుకోవడం వల్ల బీపీ మరింత తగ్గే అవకాశం ఉంటుంది. తల తిరగడం, స్పృహ కోల్పోవడం, బలహీనంగా అనిపించడం వంటి లక్షణాలను అనుభవించే వారు చియా విత్తనాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ లక్షణాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కనుక చియా విత్తనాలను తగిన మోతాదులో మితంగా తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు. అలాగే వీటిని తీసుకున్న తరువాత శరీరంలో కనిపించే లక్షణాలను గమనిస్తూ ఉండాలని కూడా వారు సూచిస్తున్నారు.

బీపీపై ప్రభావం చూపే అవకాశం..ఇక యాంటీ హైపర్‌టెన్సివ్ మందులను వినియోగించే వారు చియా విత్తనాలను తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం చాలా అవసరమని కూడా వారు తెలియ జేస్తున్నారు. బీపీ సంఖ్యలపై చియా విత్తనాలు ప్రభావం చూపిస్తాయని కనుక వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారు చెబుతున్నారు. వీటిలో ఉండే ఫైబర్ రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుంది. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు వాపును తగ్గించడంలో, రక్తనాళాల వశ్యతను మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి రక్తపోటును తగ్గిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల సిస్టోలిక్ బీపీ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చియా విత్తనాలు బీపీపై ప్రభావాన్ని చూపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.కొన్ని సూచనలు అవసరం..

ఇక వీటిని తీసుకునే విషయంలో కొన్ని సూచనలను పాటించడం మంచిదని కూడా వారు చెబుతున్నారు. చియా విత్తనాలను ఎల్లప్పుడూ నానబెట్టి నీటితో కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థలో అసౌకర్యం తగ్గుతుంది. అలాగే వీటిని మొదటగా చిన్న మొత్తంలో తీసుకోవాలి. ముందుగా ఒక టీ స్పూన్ మోతాదులో ప్రారంభించాలి. అలాగే వీటిని తీసుకున్న తరువాత శరీరంలో కనిపించే లక్షణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి.

శరీర ఆరోగ్య విషయంలో చిన్న మార్పులను గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. చియా గింజలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ లో-బీపీతో బాధపడే వారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు వహించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండ్లను అసలు తినకూడదు..

మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ పండును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే దానిమ్మ అందరికీ ఒకేవిధమైన ప్రయోజనాలను అందించదని వైద్యులు చెబుతున్నారు. కొందరికి దీనిని తీసుకోవడం ద్వారా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే కొందరు ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడుతూ ఉంటారు. దానిమ్మ గింజలు ఈ మందులతో కలిసి శరీరానికి చెందుతుంది. దానిమ్మ పండులో ఉండే సమ్మేళనాలు ఈ మందులను కాలేయం ప్రాసెస్ చేసే విధానాన్ని నెమ్మదిస్తాయి. దీంతో మందులు శరీరంలో ఎక్కువ సమయం ఉండడం వల్ల శరీరంలో ఔషధ స్థాయిలు పెరుగుతాయి. వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎక్కువవుతాయి. గుండె సమస్యలతో బాధపడే వారికి, దీర్ఘకాలిక మందులు తీసుకునే వారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.రక్తం గడ్డ కట్టే విధానంపై..దానిమ్మపండ్లు రక్తం గడ్డకట్టే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. కనుక శస్త్రచికిత్స జరగడానికి ముందు కనీసం రెండు వారాల పాటు దానిమ్మ పండ్లను తీసుకోకూడదని వైద్యులు చెబుతూ ఉంటారు. అంతేకాకుండా అనస్థీషియా మందులతో కూడా ఇవి సంకర్షణ




ఎక్కువ హానిని కలిగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపడవని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మపండ్లకు ఎవరెవరు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం. హైపోటెన్షన్ ఉంటే..దానిమ్మ పండ్లల్లో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. రోజుకు 300 ఎమ్ఎల్ దానిమ్మరసాన్ని తీసుకోవడం వల్ల రెండు నెలల్లో దాదాపు 5 ఎఎంస్త్ర వరకు సిస్టాలిక్ రక్తపోటు, దాదాపు 3 ఎఎంస్త్ర డయాస్టాలిక్ రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే హైపోటెన్షన్ తో బాధపడే వారు వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గే అవకాశం ఉంది. కొన్నిసార్లు దృష్టి లోపం, మూర్ఛ, తీవ్రమైన సందర్భాల్లో షాక్ వచ్చే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ ఏసీఈ ఇన్హిబిటర్లు, స్టాటిన్స్, బీటా బ్లాకర్స్, యాంటీకోగ్యులెంట్స్ వంటి మందులతో సంకర్షణ చెందుతాయి. దీంతో శస్త్ర చికిత్స సమయంలో రక్తస్రావం ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. అలాగే దానిమ్మ పండ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియుకు ఎంతో మేలు చేస్తుంది. కానీ సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్న వారిపై ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ పండ్లలో టానిన్లు ఉంటాయి. ఇవి పేగు పొరలకు చికాకును కలిగిస్తాయి. ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఇవి గట్టిగా ఉంటాయి. త్వరగా జీర్ణం కావు. కనుక వీటిని ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. అంతేకాకుండా దానిమ్మ పండ్లు కొందరిలో అలర్జీని కలిగించే అవకాశం ఉంది. దురద, ముఖం వాపు రావడం, దద్దుర్లు, తీవ్రమైన సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, అనాఫిలాక్సిన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆహార అలర్జీ ఉన్న వారిలో దానిమ్మతో క్రాస్ రియాక్షన్ లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 1,236, నిఫ్టీ 365 పాయింట్లు డౌన్



దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. వరుసగా 3 రోజులపాటు లాభాల్లో కదలాడిన సూచీలు.. గురువారం భారీగా పతనమయ్యాయి. అమెరికా, ఇరాన్ మధ్య భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యారు. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,236.11 పాయింట్లు లేదా 1.48 శాతం క్షీణించి 82,498.14 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 1,470.05 పాయింట్లు కోల్పోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 365 పాయింట్లు లేదా 1.41 శాతం దిగజారి 25,454.35 దగ్గర స్థిరపడింది. ఇంట్రా-డేలో 430.60 పాయింట్లు పడిపోయింది.హెవీ వెయిట్ షేర్లు ఆగమాగంహెవీ వెయిట్ ఇండెక్స్‌లైన సెన్సెక్స్, నిఫ్టీలలో మెజారిటీ షేర్లు నష్టపోయాయి. సెన్సెక్స్‌లో ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, అదానీ పోర్ట్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, ఐటీసీ, ఎటర్నల్, పవర్‌గ్రిడ్ షేర్లు నిరాశపర్చాయి. అమెరికా, ఇరాన్ నడుమ కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు.. బ్రెంట్ ముడి చమురు ధరను ఏడాది గరిష్ఠానికి ఎగదోశాయని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ రిసెర్చ్ అధిపతి వినోద్ నాయర్ పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధి మూతబడితే.. ద్రవ్యోల్బణం విజృంభిస్తుందన్న ఆందోళనలూ మార్కెట్‌ను దెబ్బతీశాయన్నారు.రూ.6.8 లక్షల కోట్లు ఆవిరిస్టాక్ మార్కెట్ల భారీ నష్టాలు.. మదుపరుల సంపదను ఒక్కసారిగా కరిగించేశాయి. గురువారం ఒక్కరోజే బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.6,79,210.10 కోట్లు హరించుకుపోయింది. ఫలితంగా రూ.4,65,22,014.57 కోట్ల (5.13 ట్రిలియన్ డాలర్ల)కు పరిమితమైంది. ఎక్స్ఛేంజీలోని 2,927 స్టాక్స్ నష్టాలతోనే సరిపెట్టు కునాయి. ఇక బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.71 శాతం, స్మాల్‌క్యాప్ 0.98 శాతం మేర నష్టాలను మూటగట్టుకున్నాయి. రంగాలవారీగా రియల్టీ షేర్లు అత్యధికంగా 2.54 శాతం క్షీణించాయి. ఆ తర్వాత విద్యుత్తు, క్యాపిటల్ గూడ్స్, సర్వీసెస్, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, యుటిలిటీస్, ఇండస్ట్రియల్స్ షేర్లున్నాయి. ఆసియా మార్కెట్ల విషయానికొస్తే.. దక్షిణ కొరియా, జపాన్ సూచీలు లాభాల్లో ముగియగా సూచీలకు సెలవు.

# ఉదయపు తిండిలో మేటి చాలామంది ఉదయం లేవగానే..





చాలామంది ఉదయం లేవగానే.. కాఫీలు, టీలు లాగించేస్తారు. అయితే, ఉదయపు ఆహారం మాత్రం.. ఆరోగ్యానికి ఎంతోకొంత ఉపయోగపడేలా ఉండాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అరటి పండు, ఖర్జూరం ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తాయని చెబుతున్నారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినగలిగే పండ్లలో ఖర్జూరాలు ముందు వరుసలో ఉంటాయి. వీటిలో ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఖర్జూరాల్లోని గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజ చక్కెరలు.. శరీరానికి తక్షణ శక్తినిస్తాయి.ఇందులోని యాంటి ఆక్సిడెంట్లు.. మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఐరన్ అధికంగా లభించడం వల్ల.. రక్తహీనతను తరిమేస్తుంది. ముఖ్యంగా గర్భిణులు, పిల్లలకు వీటిని రెగ్యులర్‌గా అందివ్వాలి. అయితే, రాత్రిపూట నీళ్ల లేదా పాలలో 2-3 ఎండు ఖర్జూరాలను నానబెట్టి.. ఉదయాన్నే పరగడుపున తింటే రెట్టింపు ప్రయోజనం చేకూరుతుంది. పొటాషియం, మెగ్నీషియం, సహజ చక్కెరలతో నిండి ఉండే అరటిపండ్లు.. శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.

వీటిలోని పొటాషియం.. గుండె పనితీరుకు ప్రయోజనం కలిగిస్తుంది. అరటి పండ్లలో 'ట్రిప్టోఫాన్' అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది శరీరంలోకి చేరిన తర్వాత సెరోటోనిన్‌గా మారుతుంది. దీనివల్ల ఒత్తిడి తగ్గి, మనసు ప్రశాంతంగా మారుతుంది. అందుకే, ఉదయాన్నే అరటిపండు తినడం వల్ల.. ఆ రోజంతా ఉల్లాసంగా గడుస్తుంది. అరటిపండ్లలో ఉండే పీచు పదార్థం.. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. జీర్ణ వ్యవస్థ సజావుగా సాగేలా చేస్తుంది. అంతేకాకుండా.. క్రమం తప్పకుండా అరటి పండ్లను తీసుకుంటే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం కూడా తగ్గుతుంది.

# ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలకు దూరంగా ఉండాల్సిందే..



జంక్‌ఫుడ్, అల్ట్రాప్రాసెస్డ్ ఫుడ్స్ తినడానికి చాలా సౌకర్యంగా, రుచిగా ఉంటాయి. వీటిని చాలా మంది ఇష్ట ంగా తింటూ ఉంటారు. ఈ మధ్య కాల ంలో వీటిని తినే వారి సంఖ్య ఎక్కువయ్యింది అని కూడా చెప్పవచ్చు. అయితే ఈ ఆహారాలు ఆరోగ్యంపై నిశ్శ బ్దంగా ప్రభావాన్ని చూపిస్తాయని మీకు తెలుసా. ఈ ఆహారాల్లో చక్కెరలు, ఉప్పు, ఫ్రిజర్వేటివ్స్, అనారోగ్య కొవ్వులు అనేకం ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసు కోవడం వల్ల కాలక్రమేణా శరీర ఆరోగ్యం మొత్తం దెబ్బతింటుంది. కనుక ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలం బించాల నుకునే వారు వీటికి దూరంగా ఉండడం మంచిది. ముఖ్యంగా నాలుగు ఆహారాలకు దూర ంగా ఉండాలని వైద్యులు చెబుతు న్నారు.ప్రాసెస్ చేయబడిన ఆహారా లు..చక్కటి జీవనశైలిని పాటించాలనుకునే వారు, చక్కటి ఆహారాన్ని తీసుకోవాలి అనుకునే వారు ప్రాసెస్ చేసిన మాంసానికి దూరంగా ఉండాలి. సాసేజ్ లు, సలామీలు, హాట్ డాగ్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. వీటిలో ప్రేగులకు హానిని కలిగించే ఫ్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. అలాగే ఎనర్జీ డ్రింక్స్ ను, శీతల పానీయాలను, చక్కెర ఎక్కువగా ఉండే పండ్ల రసాలను తీసుకోకూడదు. వీటిని తీసుకోవడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నమ్కీన్లు, చిప్స్, భుజియా సేవ్ వంటి అధిక ఉప్పు కలిగిన స్నాక్స్ ను తీసుకోకూడదు. వీటిని శుద్ధి చేసిన నూనెలతో తయారు చేస్తారు. అలాగే వీటిలో ఉప్పు కూడా అధికంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది.కుక్కీస్, స్వీట్లు..అలాగే కుక్కీస్, స్వీట్ బాక్స్, గమ్మీలు వంటి చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తీసుకోకూడదు. వీటిలో కృత్రిమ రంగులతో పాటు ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి నిశ్శబ్దంగా హానిని కలిగిస్తాయి. ఇటువంటి ఆహారాలు నెమ్మదిగా మన శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కనుక వీటిని తీసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు. ఇటువంటి ఆహారాలు మన శరీరానికి హానిని కలిగిస్తాయి. కానీ వీటిని తినాలనే బలమైన కోరిక కూడా కలుగుతూ ఉంటుంది. అలాంటప్పుడు ఇంట్లోనే తయారు చేసిన ఏవైనా చిరుతిళ్లను కొద్దిగా తినవచ్చు. లేదా గింజలు, పండ్లు వంటి ఆహారాలను తీసుకోవచ్చు. దీంతో జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఇలా పాటిస్తే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండవచ్చు.

శనివారం, ఫిబ్రవరి 21, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !




రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్లేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్‌ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

---

# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**● మత్స్యావతార అలంకారంలో నారసింహుడు**




**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి20:** మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు.దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రంప్ నిర్ణయాలపై విమర్శల..?


**● ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి**

**వాషింగ్టన్,ఫిబ్రవరి20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో-అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన '2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే'లో ఈ విషయం వెల్లడైంది.యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్ (ఆనీనిజీటె ఌసబీపూ) విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో-పసిఫిక్ లక్ష్యాలను దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమనార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.




# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

**● కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20:** ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

# బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

**● మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్**

**లండన్,ఫిబ్రవరి20:** ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్-విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ




**ఓదెల : ఫిబ్రవరి 20 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కపల్లిలో పదవ తరగతి చదువుతున్న సిరిసేటి శ్రీచరణ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు ముందుకు వచ్చి పదవ తరగతి విద్యార్థులు మొత్తం 41 మందికి పరీక్ష ప్యాడ్లను వితరణ చేసి ఆదర్శంగా నిలిచారు. విద్యార్థుల విద్యాభి వృద్ధికి తోడ్పడే కార్యక్రమాన్ని పాఠశాల కుటుంబం అభినందించింది.

సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, పుట్టినరోజులను కేవలం వేడుకలకే పరిమితం కాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం మంచి సంప్రదాయమని తెలిపారు. విద్యార్థులు సమాజపట్ల బాధ్యతతో ముందుకు సాగాలని, ఇతరులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య, రామకృష్ణ, ఎన్ శ్రీనివాస్,అమృత కిషోర్, టి. రవీం దర్, జీ రఘుపతి,జి. రవి, హరికృష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు గారిని కలిసిన వి ఆర్ కె పురం సర్పంచ్ డర్రా రమ్య



**ములుగు జిల్లా, వెంకటాపురం మండలం. ఫిబ్రవరి 20**

ములుగు జిల్లా,వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత మొదటిసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు గారిని ఈరోజు ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకా ంక్షలు తెలియజేశారు. కాంతారావు గారు మాట్లాడుతూ వచ్చే రెండున్నర సంవత్సరం తరువాత బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందమ్మా మీరు ఏమి అధైర్య పడవలసిన అవసరం లేదు అప్పుడైనా ఇప్పుడైనా మేము మీకు ఎప్పుడు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు.

## టీవీ సౌండ్ తగ్గించమన్నందుకు భర్తను కత్తితో పొడిచి చంపిన భార్య



**ఏపీ, మంగళగిరి : ఫిబ్రవరి 20,:**మంగళగిరి మండలం పెదవడ్లపూడికి చెందిన షేక్ అహ్మద్ (26) ఏసీ మెకానిక్‌గా పని చేస్తుండగా ఏడాదిన్నర క్రితం క్రాంతి అనే మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడి పెళ్లి చేసుకున్నారుక్రాంతికి గతంలోనే పెళ్లయి భర్త ఉండగా ఓ నేరంలో జైలులో ఉంటున్నాడు. తరువాత షేక్ అహ్మద్‌ను రెండో వివాహం చేసుకున్న క్రాంతిగురువారం ఇంట్లో టీవీ సౌండ్ తగ్గించమన్న అహ్మద్‌ను క్రాంతి కత్తితో పొడవంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు.


## తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చెన్నారావుపేట కేజీబీవీ సందర్శన





**చెన్నారావుపేట: 20 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మర్రిపెల్లి చందన, గోగుల సరిత సందర్శించారు. సందర్శనలో భాగంగా స్టోర్ రూమ్, కిచెన్ లన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులు కోతుల బెడద ఉందని, కోతులతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. విద్యార్థులు ఎక్కువమంది ఉంటే డైనింగ్ హాల్ కేవలం120 మందికే సరిపోయే విధంగా ఉందని తెలిపారు. వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి కమిషన్ సభ్యులు కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల విద్యాధికారి సారయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పారమ్మకొండ వద్ద సినిమా చిత్రీకరణ...



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 20,**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు నియోజకవర్గం, పాచిపెంట మండలం,చీపురువలస గ్రామ పరిధిలో పారమ్మ తల్లి కొండ ప్రాంతంలో "2050 ఇన్ ఆక్సిజన్" సినిమా షూటింగ్ సందడి కొనసాగుతోంది. ఈ చిత్రానికి దర్శకుడు రాము కత్తుల దర్శకత్వం వహిస్తున్నారు. సమాజానికి ఉపయోగకరమైన పలు సందేశాలతో ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సినిమాలో ఆక్సిజన్ కాలుష్యం, భవిష్యత్తులో రాబోయే వైరస్‌ల ప్రభావం, సమాజంలో మారబోయే జీవన శైలి వంటి ప్రధాన అంశాలను స్పృశిస్తున్నట్లు దర్శకుడు వెల్లడించారు. లేడీ ఓరియెంటెడ్ మూవీగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో హీరోయిన్‌గా అక్షిత నటిస్తున్నారు. దర్శకుడు రాము కత్తుల స్వయంగా ప్రధాన ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నారు.

ఇప్పటికే విజయవాడ సమీపంలోని కొలనకొండ గ్రామం, విజయనగరం జిల్లా గజపతినగరం పక్కన ఉన్న బొండపల్లి గ్రామ శివాలయంలో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ప్రస్తుతం పారమ్మ తల్లి కొండ పరిసర ప్రాంతాల్లోని కొండలు, వాగులు, పచ్చని పొలాల మధ్య పాతకాలం కట్టుబాట్లను ప్రతిబింబించే సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది.

ఇంకా 45 రోజులు షూటింగ్ ఇక్కడే ఉంటుందని తెలిపారు.

ఈ చిత్రంలో కొండపల్లి అప్పారావు, పేత కమ్ శెట్టి రమేష్, ఇప్పిలి దిలిప్ కుమార్, కాటర్ గడ్డ బాబు, బాణాల రాజేష్, భలే ధన్వంతరి, పెట్ల అన్నపూర్ణ దేవి తదితర నూతన నటీనటులు నటిస్తున్నారు.సామాజిక సందేశంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో అవగాహన కల్పించే విధంగా ఉండబోతుందని చిత్రబృందం మన లక్ష్యం న్యూస్ కు తెలిపారు.


## గుర్రంపోడు మండల కేంద్రంలో ఘనంగా గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**గుర్రంపోడు: ఫిబ్రవరి 20,** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గుర్రంపోడ్ మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ నూతనంగా ఏర్పాటుచేసిన గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ ను శుక్రవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్రంపోడు మండల కేంద్రంలో అత్యాధునిక వసతులతో ఫంక్షన్ హాల్ ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, మండలంలోని ప్రజలు వివాహాది శుభకార్యాలకు అత్యాధునిక వసతులు కలిగిన గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, గాలి రవికుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు,మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడుకాగజ్ నగర్ పట్టణంలో ప్రకృతి వైజ్ఞానిక యాత్ర

- ప్రకృతిని కాపాడుకుందాం
- వైజ్ఞానిక దృక్పథం పెంపోందిద్దాం
- రారాజ్యాంగాన్ని కాపాడుకుందాం




**కొమరంభీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 20,:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2026జనవరి27 నుండి 2026ఫిబ్రవరి 28వరకు ప్రకృతి వైజ్ఞానిక యాత్ర విజ్ఞాన దర్శిని, నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండషన్ ఆధ్వర్యంలో నిర్వహించు సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలో నేడు ప్రకృతి వైజ్ఞానిక యాత్ర గలదు, ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం

కేంద్ర ప్రభుత్వ పాలనలో మత ఉన్మాదం, ద్వేషం పెచ్చరిల్లుతున్నది. ప్రకృతి వనరులను కార్పోరేట్లకు అప్పగించి ప్రకృతిని నాశనం చేస్తున్నది.

ఈ నేపథ్యంలో "ప్రకృతిని కాపాడుదాం, వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందిద్దాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం" అనే నినాదంతో విజ్ఞాన దర్శని, నెహ్రూ నేచర్ ఫౌండేషన్ బాధ్యులు రమేష్, కవి జయరాజ్ ఆధ్వర్యంలో "ప్రకృతి వైజ్ఞానిక యాత్రను" వివిధ జిల్లాలలో నిర్వహిస్తున్నారు. ఈ యాత్రకు నేడు కాగజ్నగర్ మధ్యాహ్నం కార్యక్రమం ఉంటుంది

ఈ కార్యక్రమంలో ప్రజాకవి జయరాజు విజ్ఞాని దర్శిని రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రకృతిని ప్రేమించే వారుప్రకృతి వైజ్ఞానిక యాత్రను విజయ వంతం చేయాలని ఒక ప్రకటనలో ముంజం ఆనంద్ సిపీ ఎం తెలిపారు..

## యుద్ధ మేఘాల నీడలో ఆకాశానికి ధరలు



ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంపై మరోసారి యుద్ధ మేఘాలు ముసురుకుంటున్నాయి. ఎప్పుడు ఏ వైపు నుంచి విపత్తు ముంచుకొస్తుందో తెలియని అనిశ్చితిలో, పెట్టుబడిదారులు 'సురక్షిత ద్వీపం' కోసం వెతుకులాడుతున్నారు. ఈ అన్వేషణకు ఏకైక సమాధానంగా 'బంగారం' కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా ఊగిసలాటలో ఉన్న పసిడి ధరలు, గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక్కసారిగా ఊపందుకోవడం వెనుక కేవలం మార్కెట్ సెంటిమెంట్ మాత్రమే లేదు; దీని వెనుక అంతర్జాతీయ రాజకీయాలు, ద్రవ్యోల్బణ గణాంకాలు మరియు అగ్రరాజ్యాల వ్యూహ ప్రతివ్యూహాలు దాగి ఉన్నాయి.ప్రస్తుత పసిడి పరుగుకు అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలే ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో సైనిక ఘర్షణ సంభావ్యత వార్తలు ఇన్వెస్టర్లలో వణుకు పుట్టిస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటే అది కేవలం కొన్ని రోజుల్లో ముగిసేది కాదని, వారాల పాటు కొనసాగే ప్రమాదం ఉందన్న మార్కెట్ విశ్లేషకుడు జామీ దత్తా హెచ్చరికలు పసిడిని ఒక 'సేఫ్ హావెన్'గా మార్చాయి. వైట్ హౌస్ సిట్యుయేషన్ రూమ్‌లో జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం కావడం, మార్చి మధ్య నాటికి సైనిక దళాల మోహరింపుపై చర్చలు జరగడం చూస్తుంటే.. యుద్ధ భయం మార్కెట్లను ఎంతలా కుదిపేస్తోందో అర్థం చేసుకో వచ్చు.పై అమెరికా ఫెడ్ నిర్ణయాల సందిగ్ధతమరోవైపు, అమెరికా కేంద్ర బ్యాంక్ 'ఫెడరల్ రిజర్వ్' జనవరి సమావేశ మినిట్స్ విచిత్రమైన పరిస్థితిని వెల్లడించాయి. వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడంలో ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ, భవిష్యత్ దిశపై సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ద్రవ్యోల్బణం పెరిగితే అదనపు వడ్డీ రేట్ల పెంపుదల, తగ్గితే కోతలకు మొగ్గు చూపడం వంటి ఊగిసలాటలు పెట్టుబడిదారులను డాలర్ ఆధారిత ఆస్తుల నుండి దూరం చేస్తున్నాయి. అంచనా ప్రకారం, జూన్ నెలలో వడ్డీ రేట్ల కోత ఉండవచ్చన్న ఆశలు బంగారం వంటి దిగుబడి లేని లోహాలకు సానుకూలంగా మారాయి.

అంతర్జాతీయ మార్కెట్ లెక్కలుఏప్రిల్ డెలివరీకి సంబంధించిన అమెరికా గోల్డ్ ఫ్యూచర్స్ 0.4 శాతం పెరిగి ఔన్సుకు 5,031.20 డాలర్లకు చేరుకోవడం ఒక చారిత్రక పరిణామం. కేవలం బంగారం మాత్రమే కాకుండా, స్పాట్ ప్లాటినం 2,100 డాలర్లకు, పల్లాడియం 1,733 డాలర్లకు పెరగడం చూస్తుంటే విలువైన లోహాలన్నింటికీ డిమాండ్ పెరుగుతోందని స్పష్టమవుతోంది. వెండి ధరలు ప్రస్తుతం నిలకడగా ఉన్నప్పటికీ, 86 డాలర్ల స్థాయిని దాటితేనే 'బుల్లిష్' దశ ప్రారంభమవుతుందని సాక్సో బ్యాంక్ విశ్లేషకులు అభిప్రాయపడటం గమనార్హం. జెనీవాలో ఇరాన్‌తో జరిగిన చర్చల్లో కొంత పురోగతి కనిపించినా, కీలక విభేదాలు ఇంకా అలాగే ఉన్నాయి. ఈ చర్చలు సఫలమైతే ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది, లేదంటే పసిడి పరుగు ఇప్పట్లో ఆగేలా లేదు. రాబోయే వారపు

నిరుద్యోగ భత్యాల డేటా మరియు వ్యక్తిగత వినియోగ వ్యయాల నివేదిక వెలువడితే తప్ప ఫెడ్ రిజర్వ్ విధానంపై స్పష్టత రాదు. అప్పటి వరకు

అంతర్జాతీయ రాజకీయ

## పీఎఫ్ డబ్బులు చిటికెలో.. పైలట్ ప్రాజెక్ట్ స్టార్ట్ అయింది




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తన కోట్లాది మంది సభ్యుల కోసం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. సాధారణంగా పీఎఫ్ డబ్బులు చేతికి అందాలంటే ఆన్‌లైన్‌లో అప్లై చేసిన తర్వాత కూడా బ్యాంక్ బదిలీ కోసం రెండు మూడు రోజులు వేచి చూడాల్సి వచ్చేది. కానీ ఇకపై ఆ అవసరం ఉండదు.టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ, యూపీఐ మరియు ఏటీఎం ద్వారా నేరుగా పీఎఫ్ నిధులు ఉపసంహరించుకునే వెసులుబాటును కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. 2026 ఏప్రిల్ నాటికి ఈ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కార్మిక మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే 100 డమ్మీ ఖాతాలపై పైలట్ ప్రాజెక్టును మొదలుపెట్టి, సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది.ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, పీఎఫ్ క్లెయిమ్ ఆమోదించబడిన నిమిషాల్లోనే యూపీఐ ద్వారా డబ్బులు సభ్యుడి బ్యాంక్ ఖాతాకు చేరుతాయి. యూపీఐ రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్ కావడమే దీనికి ప్రధాన కారణం. ఇక ఏటీఎం ద్వారా నగదు పొందాలనుకునే వారు, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ వెరిఫికేషన్ మరియు మొబైల్‌కు వచ్చే ఓటీపీ ద్వారా తమ గుర్తింపును ధృవీకరించుకోవాల్సి ఉంటుంది. ధృవీకరణ పూర్తయిన వెంటనే ఏటీఎం యంత్రం ఆమోదించబడిన నగదును అందిస్తుంది. ముఖ్యంగా మెడికల్ ఎమర్జెన్సీ వంటి అత్యవసర సమయాల్లో పాక్షిక ఉపసంహరణలు అయితే, ఈ వ్యవస్థను అమలు చేయడం వెనుక కొన్ని సవాళ్లు కూడా పొంచి ఉన్నాయి. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ వద్ద సభ్యుల బ్యాంక్ ఖాతా వివరాలు ఉన్నప్పటికీ, యూపీఐ ఐడీలు లేవు. అలాగే, యూపీఐ ఐడీలు ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉన్నప్పటికీ, ఈపీఎఫ్ఓ సిస్టమ్‌తో వాటిని అనుసంధానించడానికి అదనపు సాంకేతిక వ్యవస్థ అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు, పాత రికార్డుల్లో పేర్లు లేదా సర్వీసు వివరాల్లో వ్యత్యాసాలు ఉంటే, చెల్లింపు మార్గం యూపీఐ అవకాశం ఉంది.

శనివారం, ఫిబ్రవరి 21, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఇడ్లీ దోశ.. ఈ రెండింటిలో ఎవరికి ఏది బెస్ట్..



తెలుగు రాష్ట్రాల్లో అల్పాహారాల్లో ఇడ్లీ లేదా దోశ కామన్. రెండూ పులియబెట్టిన పిండితో తయారు చేసినవే. ఈ రెండిటి ఆకృతి, రుచిలో కొంత భిన్నంగా ఉంటాయి. ఇడ్లీని పూర్తిగా ఆవిరిపై ఉడికిస్తారు.. ఇక, పెనంపై నూనెతో కాల్చిన దోశలు క్రిస్పీగా, కలర్‌ఫుల్ గా నోరూరిస్తూ ఉంటాయి. రుచిలోనూ దేని ప్రత్యేకత దానిదే. కానీ, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చాలామంది ఇడ్లీ విత్ సాంబార్ అండ్ చట్నీ బెస్ట్ అని చెబుతూ ఉంటారు. అయితే, దోశ ను ఇష్టపడే వారు ఉన్నారు. ఈ రెండింటిలో హెల్తీ ఫుడ్ ఏదనే చర్చ ఉంది. ఎవరికి ఏది మంచిదో నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఇడ్లీ.. దోశ దాదాపుగా ప్రతీ ఇంటా ఉంటాయి. అయితే, ఈ రెండింటి వినియోగం.. ఆరోగ్య ప్రయోజనాల పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇడ్లీలను ఆవిరిపై ఉడికించడం వల్ల అవి ఏ మాత్రం నూనెను పీల్చుకోవు. దీనికి విరుద్ధంగా, దోశలను సాధారణంగా క్రిస్పీగా మారడానికి నెయ్యి లేదా నూనెతో పాన్-ఫ్రై చేస్తారు. దీని వలన వాటి కేలరీలు, కొవ్వు శాతం పెరుగుతుంది. అదే విధంగా పులియబెట్టిన పిండితో చేసే ఇడ్లీలు ప్రక్రియ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పోషకా ల శోషణను పెంచుతుంది. అన్ని వయసుల వారికి ఇడ్లీలను ఆరోగ్యకరమైన ఎంపిక. ఇడ్లీలు సుల భంగా జీర్ణమవుతాయి. వ్యాయామం తర్వాత తినేందుకు బెస్ట్ ఫుడ్. ఇవి జీర్ణవ్యవస్థపై ఒత్తిడి కలిగించకుండా అవసరమైన శక్తి, పోషకాలను అందిస్తాయి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇడ్లీ మంచి ఎంపిక. ఇడ్లీలోని కిణ్వ ప్రక్రియ కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలలో పెరుగుదలను తగ్గిస్తుంది.అదే విధంగా దోశలు తిన్న తర్వాత కడుపు నిండినట్లుగా అనిపించడమే కాక సంతృప్తిగానూ ఉంటుంది. ముఖ్యంగా ప్రోటీన్-రిచ్ లేదా ఫైబర్-రిచ్ ఫిల్లింగ్‌లతో కలిపి తీసుకుంటే. ఇది ఆకలిని తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారి ప్రయత్నాలకు మద్దతు ఇస్తుంది. దోశల్లో వివిధ రకాలు ఉంటాయి. వీటి తయారీకి వివిధ రకాల కూరగాయలు, ప్రోటీన్లను జోడించేందుకు అవకాశం ఉంటుంది. అవసరమైనన్ని పోషకాలతో తయారుచేసుకునే సౌలభ్యం ఉంటుంది. దోశలు అధిక కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా స్థిరమైన శక్తిని అందిస్తాయి. ఇది అల్పాహారం లేదా వ్యాయామానికి ముందు తింటే స్థిరమైన శక్తి లభిస్తుంది. ఇతర ఆహారపదార్థాల తో పోలిస్తే మంచి ఎంపిక. ఇడ్లీ, దోశల్లో ఏది ఎంచుకోవాలనే ప్రశ్న వస్తే, అది ఆయా వ్యక్తుల ఆరోగ్యకర స్థితి, ప్రాధాన్యతలపై ఆధారపడి ఉంటుంది. కడుపుకు మృదువుగా ఉండే తేలికైన, తక్కువ కొవ్వు భోజనం కోసం చూస్తున్నట్లయితే ఇడ్లీ తినడం మంచిది. అలాకాక, కడుపు నిండిన అనుభూతి, రుచి రెండూ కావాలని కోరుకునేవారికి తక్కువ నూనెతో చేసిన దోశ బెస్ట్ ఛాయిస్. ప్రోటీన్ అధికంగా ఉండే సాంబార్, చట్నీలతో కలిపి తింటే ఇడ్లీ, దోశ రెండూ పోషకాహారాలే అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ఫిబ్రవరి 21 :** ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో వికారాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా వేగవంతంగా విచారణ పూర్తి చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అనంతరం ఎస్పీ, మాట్లాడుతూ, ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఆస్తి నేరాలు వంటి అంశాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించే దిశగా పని చేయాలన్నారు. అలాగే ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని, నేరస్తులపై మాత్రం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో పని చేస్తూ, ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీస్ వ్యవస్థ ముందుకు సాగాలని తెలిపారు.

గ్రామ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల సమయంలో పోలీస్ యంత్రాంగం ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులను అభినందించారు. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధత, క్రమశిక్షణతో టీమ్ వర్క్‌తో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను గుర్తించి, ప్రజల భద్రతే లక్ష్యంగా పని చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడవద్దని జిల్లా ఎస్పీ, సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ జానయ్య, ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, పరిగి సీఐ, శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్, ధరూర్, తాండూర్, వికారాబాద్,
సిఐ, లు, ఆర్ఐ, లు, ఎస్.ఐ లు, ఆర్ ఎస్ఐ, లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్,లతో పెట్టుకుంటే కోడంగల్ లో తిరగనివ్వం



**- సొంత కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయించిన తిరుపతి రెడ్డి**

**- మీ రౌడీ ఇజం గుండా గిరి కొడంగల్ లో చల్లదు**

**- మీడియా సమావేశంలో మాదిరాజ్ సంఘం నాయకులు**

**కొడంగల్ ఫిబ్రవరి 21 :** నిరంతరం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం పార్టీ చేసిన బంగారు గోవిందు ముదిరాజ్, కు మద్దూరు మున్సిపల్ ఛైర్మెన్, పదవి ఇస్తామని మాటిచ్చి 3 కోట్లు ఖర్చు పెట్టించి తీరా చూస్తే గోవిందు, కు కాకుండా మరొకరికి చైర్మన్ పదవి ఇవ్వడంతో సిఎం సోదరుడు తిరుపతి రెడ్డి, తీరును తీవ్రంగా కండించిన దౌల్తాబాద్ మండల మాజీ జడ్పిటిసి కోట్ల మహిపాల్ ముదిరాజ్, కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్, నాయకులు, శుక్రవారం మద్దూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... అధికారమదంతో కూడంగల్ లో రౌడీయిజాన్ని చలాయిస్తూ ఓ అమాయకుడికి చైర్మన్ పదవి ఆశపెట్టి మోసం చేసిన తిరుపతిరెడ్డి తీరును ఖండిస్తూ..తను వెళ్తున్న కాన్వాయిని అడ్డుకొని మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేయించి చైర్మన్ పదవి వేరే వాళ్లకు ఇచ్చి ఇంత మోసం చేస్తారా అని తిరుపతిరెడ్డి, ని అడిగితే పొంతన లేని సమాధానం చెప్పడంతో అక్కడే ఉన్న గోవిందు అనుచరులు కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి తిరుపతి రెడ్డి డౌన్ డౌన్ అంటూ నిరసన చెప్పట్టారు. ఎంతకీ అక్కడి నుండి వెళ్లకపోవడంతో మా పార్టీ కార్యకర్తలు అని కనికరం లేకుండా తిరుపతి రెడ్డి, పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించి వారిని కొట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తునమన్నారు. ప్రోటోకాల్, కు ఎలాంటి అర్హత లేకుండానే ఎస్పీ, డీఎస్పీ, లాంటి అధికారులను అడ్డం పెట్టుకొని మా ముదిరాజ్, లపై లాఠీ ఛార్జ్ చెయించిన తిరుపతి రెడ్డి, ఖబర్దార్, ముదురాజ్, బిడ్డలతో పెట్టుకుంటే కోడంగల్ లో తిరగనివ్వమంటూ హెచ్చరించారు.
కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మోచేతి నీళ్లు తాగే ముదిరాజ్ దద్దమ్మలు ఈ విషయాన్ని ఖండించాల్సింది పోయి అక్కడ ఎలాంటి లాఠీ ఛార్జ్ జరగలేదు ప్రతి పక్ష పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అంటూ బుకహిస్తున్నారు అలాంటి చిల్లారా నాయకులకు ఒకటే చెప్తున్నాం మీ జాతి గౌరవానికి అవమానం జరిగినపుడు అయిన కళ్ళు తెరిచి మీ నాయకులను ప్రశ్నించండి తప్పు లేదు కానీ వాళ్ళ మోచేతి నీళు తాగి మా జాతికి తూట్లు పొడుస్తం అంటే చూస్తూ ఊరుకోము ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులరా అని హెచ్చరించారు. మా ముదిరాజ్, బిడ్డను డబ్బులు ఖర్చు పెట్టించి మోసం చేసింది కాగా పోలీసులతో కొట్టిస్తవా, రాబోయే ఎన్నికల్లో మా ముదిరాజ్ బిడ్డల తడాఖా చూపిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో కోట్ల మహిపాల్ ముదిరాజ్ దౌల్తాబాద్ మండల మాజీ జెడ్పిటిసి గోపాల్ ముదిరాజ్ కన్సలర్ నర్సిములు, ముదిరాజ్ సాయిలు, ముదిరాజ్, నీలి రాములు ముదిరాజ్, సర్పంచ్ మహిపాల్ ముదిరాజ్, వెంటయ్య, కూర వెంటయ్య, ముదిరాజ్ నారాయణ ముదిరాజ్ ఎల్లప్ప కొడంగల్ ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# హోటల్ స్టైల్ 'టమోటా బాత్'.. ఇలా ట్రై చేయండి.. టేస్ట్ మర్చిపోరు



టమోటాలను చూస్తేనే నోరూరుతుంది. కర్రీ ఏదైనా టమోటాలు ఒకటి లేదా రెండు వేస్తే ఆ టేస్టే వేరే లెవెల్ ఉంటుంది. అలాగే అనేక రకాల వంటల్లో టమోటాలను ఉపయోగిస్తారు. వీటితో పప్పు, ఫ్రై లేదా పచ్చడి చేసుకుంటారు. అయితే ఓసారి హోటల్ స్టైల్? లో ఇలా టమోటా బాత్ ట్రై చేశారంటే సూపర్? టేస్టీగా ఉంటుంది. ఇది టిఫిన్ తో పాటు లంచ్ లోనూ బాగుంటుంది. పిల్లలు, పెద్దలు అని తేడా లేకుండా ఈ టమోటా బాత్ ను ఇష్టంగా తినవచ్చు. మరి సూపర్ టేస్టీ టమోటా బాత్ తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటి.. టమోటా బాత్ తయారీ విధానం..ఇక్కడ చూద్దాం..టమోటా బాత్ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. టమోటాలు, బొంబాయి రవ్వ, క్యారెట్, అల్లం, ఉల్లిపాయలు, బఠానీలు, పచ్చిమిర్చి, కరివేపాకు, కొత్తిమీర, శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీడిపప్పు, పసుపు, జీలకర్ర, పసుపు, ఉప్పు తగినంత, నూనె లేదా నెయ్యి తీసుకోవాలి.టమోటా బాత్ తయారీ విధానం చూస్తే.. ముందుగా స్టవ్ ఆన్ చేసి దానిపై గిన్నె పెట్టుకోవాలి. అందులో బొంబాయి రవ్వను వేసి వేయించుకోవాలి. సన్నటి మంట మీద వేయిస్తే మంచిగా వేగుతుంది. బొంబాయి రవ్వను పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత అదే గిన్నెలో కొద్దిగా నెయ్యి, నూనె వేసి అందులో జీడిపప్పు వేయించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అదే నూనెలో జీలకర్ర, ఆవాలు, మినపప్పు, శనగపప్పుతో పాటు ఉల్లిపాయ ముక్కలు కూడా వేసి బాగా వేయించుకోవాలి.ఇప్పుడు ఇందలోనే పచ్చిమిర్చి, అల్లం తరుగు వేసి పచ్చివాసన పోయేంత వరకూ వేయించుకోవాలి. ఇప్పుడు అందులోనే టమోటా ముక్కలు, క్యారెట్ తరుగు, పసుపు, కరివేపాకు, పచ్చి బఠానీలు వేసి వేయించుకోవాలి. అందులో నీళ్లు పోసి మరిగించుకోవాలి. ఆ తర్వాత ఉప్పు వేసి మగ్గించుకోవాలి. ఆ మిశ్రమంలో రవ్వ వేసి కలిపి మూత పెట్టుకోవాలి. చివరగా కొత్తిమీరతో పాటు ముందుగా వేయించిన జీడి పప్పు, కొద్దిగా నెయ్యి వేసి స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే సూపర్ టేస్టీ టమోటా బాత్ రెడీ అయినట్టే..

# 13వ వార్డులో మురుగునీటి సమస్యకు పరిష్కారం

**- సిమెంట్ పైపులతో మరమ్మతులు**

**- కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ**



**పరిగి ఫిబ్రవరి 21 :** అధికారుల పాలనలో మురుగు నీటితో ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్, సమీనా తాహీర్ అలీ, పరిగి పట్టణ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో అధికారులను నిర్లక్ష్యం వలన గత కొన్ని రోజులుగా మురుగునీటి కాలువలో చెత్త పేరుకుపోయి మురుగు నీరు అంతా అక్కడే నిలిచిపోవడంతో దుర్వాసన దోమలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ, వెంటనే స్పందించి గురువారం అక్కడికి వెళ్లి మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిస్థితిని పరిశీలించి శుక్రవారం మున్సిపల్ సిబ్బంది.తో మోరిలో పేరుకుపోయిన చెత్తను తొలగించి సిమెంట్ పైపులను ఏర్పాటుచేసి మురుగునీటి సమస్యను పరిష్కరించడంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డు పరిధిలోని ఆయా కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకురావాలన్నారు. అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించి తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. కాలనీలో శుభ్రత, మురుగు నీటి పారుదల, విధి దీపాలు, రోడ్ల పరిస్థితి, ముఖ్యంగా వేసవికాలం ప్రారంభం కావడంతో
తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఖాళీ కడుపుతో నీంబూ పానీ తీసుకుంటే చాలు



నిమ్మ.. ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడే అద్భుత ఔషధం. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని తాజాగా ఉంచడం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు శరీరానికి అనేక విధాలుగా సహాయపడుతుంది. మన వంటకాల్లో ఇది నిత్యావసరం కూడా. పులిహోర వంటి వంటకాల్లో నిమ్మ లేనిదే పని జరగదు. రుచి కోసం ఉపయోగిస్తారు. దీనికి ఔషధ గుణాలు అనేకం ఉన్నాయి.రోజువారీ జీవితంలో ..విటమిన్ సీ, ఇతర పోషకాలతో సమృద్ధిగా ఉండే నిమ్మరసం, తక్కువ కేలరీలు, లో షుగర్ కంటెంట్ ఉన్న పానీయం. దైనందిన జీవితంలో నిమ్మరసాన్ని చేర్చుకోవడం వల్ల ఈ ఏడు అద్భుత ప్రయోజనాలను పొందవచ్చు. డీహైడ్రేషన్ అనేది అన్ని వయసుల వారిలో సాధారణ సమస్య. మహిళలు రోజుకు సుమారు 2.7 లీటర్ల నీటిని, పురుషులు 3.7 లీటర్ల నీటిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజువారీ జీవితంలో నిమ్మరసం/నీంబూపానీ కలుపుకొంటే అదనపు ప్రయోజనాలు లభిస్తాయి.ప్రతిరోజూ నిమ్మరసం తాగడం వల్ల.. విటమిన్ సీ కి మంచి వనరు నిమ్మ. ఇది బలమైన యాంటీఆక్సిడెంట్ గా పనిచేస్తూ, రోగనిరోధక వ్యవస్థను కాపాడుతుంది. సగం నిమ్మకాయ రసాన్ని ఒక గ్లాసు నీటిలో కలుపుకోవడం ద్వారా రోజువారీ విటమిన్ సీ అవసరాన్ని సులభంగా తీర్చుకోవచ్చు. ప్రతిరోజూ నిమ్మరసం తాగడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి ప్రమాదాలు తగ్గుతాయి కూడా. నిమ్మకాయలో ఉండే పెక్టిన్ ఫైబర్ ఆకలిని సమర్థవంతంగా తగ్గిస్తుంది. ఇది ఆహారం, తీపి పదార్థాల పట్ల కోరికలను నియంత్రించడంలో సహాయపడుతుంది. సోడా వంటి పానీయాలకు బదులుగా రోజువారీ నిమ్మరసం తీసుకోవడం మంచిది. ఇది కేలరీలను తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ సీ చర్మం ముడతలు పడకుండా, పొడిబారకుండా, వృద్ధాప్య ఛాయలు, సూర్యరశ్మి నుండి కలిగే నష్టాన్ని నివారిస్తుంది.శక్తివంతమైన ఆల్కలీన్ డ్రింక్.. నిమ్మకాయ శరీరాన్ని డిటాక్సిఫై చేసి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. ఆహారంలో క్రమం తప్పకుండా నిమ్మరసాన్ని చేర్చడం ద్వారా తాజాగా, ఎనర్జిటిక్ గా ఉండొచ్చు. మలబద్ధకంతో బాధపడుతున్నప్పుడు నిమ్మరసం తీసుకోవడం చాలా మంచిది.

# సూపర్ 8 కోసం టీం ఇండియా భారీ మార్పులు!



టీ' 20 ప్రపంచ కప్ 2026లో సూపర్ 8 దశ పోటీ ఫిబ్రవరి 21న ప్రారంభమవుతుంది. తదుపరి దశకు చేరుకునే ఎనిమిది జట్లను నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. టీం ఇండియా తన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచి గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీం ఇండియా స్పష్టంగా బాగా రాణిస్తోంది, కానీ ఖూఫా, నెదర్లాండ్స్ వంటి జట్లు భారత బౌలింగ్ లోపాలను బహిర్గతం చేశాయి. ఇది కాస్త ఆందోళన కలిగిస్తోంది. గ్రూప్ దశలో, ఇషాన్ కిషన్ నుంచి వరుణ్ చక్రవర్తి, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వరకు అందరూ బాగా రాణించారు. అయితే, కొంతమంది ఆటగాళ్ళు అంచనాలను అందుకోలేకపోయారు. వారి ప్రదర్శన ఆధారంగా సూపర్ 8 నుంచి ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉంది. వారిలో ముగ్గురు ఆటగాళ్ల పేర్లు ఎక్కువగా వినిపిస్తోంది. 2025లో అభిషేక్ శర్మ 859 పరుగులు చేశాడు. అదే బ్యాట్స్‌మన్ 2026 ు20 ప్రపంచ కప్‌లో మొదటి మూడు ఇన్నింగ్స్‌లలో తన ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. దీంతో ఏం జరుగుతోందనే అనుమానం చాలా మందిలో కనిపిస్తోంది. ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఇప్పటికే 0 పరుగులకే హ్యాట్రిక్ అవుట్‌లను సాధించాడు. గ్రూప్ దశ కంటే సూపర్ 8 దశ చాలా కఠినంగా ఉంటుంది. జట్టుకు గట్టి సవాల్‌గా మారనుంది. అభిషేక్ పేలవమైన ఫామ్ టీమ్ ఇండియా ప్రపంచ కప్ గెలవాలనే ఆశలకు ఆటంకం కలిగించక ముందే అతన్ని ప్లేయింగ్ 11 నుంచి తొలగించే అవకాశం ఉంది.గ్రూప్ దశలో రింకు సింగ్ నాలుగు మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఖూఫాతో జరిగిన మ్యాచ్‌లో, అతను 14 బంతుల్లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పటి నుంచి అతను మూడు ఇన్నింగ్స్‌లలో 6, 4, 4 బంతులను ఎదుర్కొన్నాడు. అతనికి ఎక్కువగా 7 స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. కానీ వాషింగ్టన్ సుందర్ రాకతో, రింకును ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించవచ్చు. రింకు ఎక్కువ బంతులు ఆడలేదు, కాబట్టి అతను పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అయితే, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌లో కూడా ఇలాంటి పాత్ర పోషించగలడు, అతని రాక బౌలింగ్ విభాగాన్ని పటిష్టం అవుతుంది. అర్ష్‌దీప్ సింగ్ ఆడతా డా లేదా కొత్త ఆటగాడు ఆడతాడా అనేది పిచ్ పరిస్థి తులపై ఆధారపడి ఉంటుంది. శ్రీలంకలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో, టీమ్ ఇండియా అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టి, అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంది.



# మా జట్టుకు ఓ విరాట్ కోహ్లీ కావాలి..

2026 టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశ నుంచే హాట్ ఫేవరెట్ ఆస్ట్రేలియా జట్టు అనూహ్యంగా నిష్క్రమించింది. ఈ ఓటమి అనంతరం ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ పాట్ కమ్మిన్స్ భారత రన్ మెషిన్ విరాట్ కోహ్లీపై చేసిన వ్యాఖ్యలు క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. వరల్డ్ కప్‌లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమిని విశ్లేషిస్తూ, ఒక దశలో 18 బంతుల్లో 48 పరుగులు కావాల్సిన పరిస్థితిని కమ్మిన్స్ గుర్తుచేశారు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ తప్ప మరే బ్యాటర్ కూడా ఆ లక్ష్యాన్ని ఛేదించలేడని ఆయన అభిప్రాయపడ్డారు. "మా జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నారు, కానీ మాకొక విరాట్ కోహ్లీ లేడు. మ్యాచ్ ఓడిపోయే స్థితిలో ఉన్నప్పుడు ఒత్తిడిని చిత్తు చేస్తూ జట్టును ఒంటి చేత్తో గెలిపించే సత్తా ఒక్క కోహ్లీకే ఉంది," అని కమ్మిన్స్ తెలిపారు. జింబాబ్వేతో ఆడిన మ్యాచ్‌లో ఆఖరి ఓవర్లలో అలాంటి ఇన్నింగ్స్ ఆడగలిగే బ్యాటర్ లేకపోవడం వల్లే ఓడిపోయామని ఆయన వెల్లడించారు. కోహ్లీ క్రీజులో ఉంటే ప్రత్యర్థి జట్టులో భయం ఉంటుందని, 37 ఏళ్ల వయసులో కూడా అతడి ఫిట్నెస్, ఆట పట్ల అంకితభావం అద్భుతమని కమ్మిన్స్ కొనియాడారు. విరాట్ కోహ్లీ కేవలం తన బ్యాటింగ్ సామర్థ్యంతోనే కాకుండా, తన ఫిట్నెస్‌తోనూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. 37 ఏళ్ల వయసులో కూడా కోహ్లీ చూపిస్తున్న ఫిట్నెస్, ఆట పట్ల ఉన్న అంకితభావం అద్భుతమని, అది ఏ యువ ఆటగాడికైనా స్ఫూర్తిదాయకమని కమ్మిన్స్ కొనియాడారు. ఆస్ట్రేలియా బ్యాటర్లు ఒత్తిడికి లోనై వికెట్లు పారేసుకున్న చోట కోహ్లీ ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని కమ్మిన్స్ అభిప్రాయపడ్డారు.



# భారత్ సెమీస్ చేరదు

## ● పగటి కలలు కంటున్న పాక్ క్రికెటర్!

టీ20 వరల్డ్ కప్ 2026 కీలక దశకు చేరుకుంది. లీగ్ దశ ముగిసి సూపర్-8 సమరానికి తెరలేస్తున్న వేళ మైదానంలో ఆట కంటే ముందే మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌కు చెందిన మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ టీమిండియాపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో కార్చిచ్చు రేపుతున్నాయి. టీమిండియా సెమీఫైనల్‌కు చేరే అవకాశమే లేదంటూ ఆయన చేసిన జోస్యంపై క్రికెట్ అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.లీగ్ దశలో టీమిండియా అజేయంగా నిలిచినప్పటికీ.. మహ్మద్ ఆమిర్ మాత్రం భారత బ్యాటింగ్ వైఫల్యాలనే ప్రధానంగా ప్రస్తావించారు. పాకిస్థాన్‌తో జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మినహా, మిగిలిన లీగ్ మ్యాచ్‌ల్లో భారత టాపార్డర్ తడబడిందని ఆయన విమర్శించారు. అమెరికా, నమీబియా వంటి జట్లతో ఆడినప్పుడు కూడా బ్యాటింగ్ లైనప్ కుప్పకూలిందని.. ఇలాంటి ప్రదర్శనతో బలమైన జట్లు ఉండే సూపర్-8లో నెగ్గుకురావడం అసాధ్యమని ఆమిర్ అభిప్రాయపడ్డారు. "భారత్ సెమీస్ చేరదు.. ఇది రాసి పెట్టుకోండి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కసుతో కూడినవిగా కనిపిస్తున్నాయి.మహ్మద్ ఆమిర్ తన విశ్లేషణలో టీమిండియాను పక్కన పెట్టి, ఇతర జట్లకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న ఫామ్ ప్రకారం దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఏ జట్టునైనా ఓడించే సత్తా ఈ రెండు జట్లకు ఉందని, గ్రూప్-1 నుంచి ఇవే సెమీస్‌కు వెళ్తాయని జోస్యం చెప్పారు. 2024 డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ కంటే, ఈ జట్లే నిలకడగా ఉన్నాయని అమీర్ వాదించడం గమనార్హం.

# సికిందర్ రజా అరుదైన ఘనత!



క్రికెట్‌లో వయసు అనేది కేవలం ఒక నెంబరే అని మరోసారి నిరూపించాడు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా. ఈ టీ20 వరల్డ్‌కప్‌లో ఆడుతున్న రజా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గురువారం శ్రీలంకతో మ్యాచ్‌లోనూ రజా అత్యుత్తమ ఇన్నింగ్స్‌లో చెలరేగిపోయాడు. తుఫాన్ ఇన్నింగ్స్‌తో తమ జట్టుకు విజయం అందించాడు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ రికార్డను రజా బ్రేక్ చేశాడు.కాగా, ఈ మ్యాచ్‌లో రజా 26 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. 4 సిక్సర్లు, 2 ఫోర్లు ఉన్నాయి. కీలకమైన దశలో బ్రియాన్ బెన్నెట్‌తో కలిసి 65 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో అతడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అయితే ఈ అవార్డును అందుకోవడం ద్వారా సికందర్ రజా కొత్త రికార్డును సృష్టించాడు. నిన్నటికి సికిందర్ రజా వయసు 39 సంవత్సరాల 301 రోజులు. దీంతో ఒకెప్టెన్‌గా ×జజ టోర్నమెంట్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్న అతి పెద్ద వయస్కుడిగా రజా రికార్డు కొట్టాడు. ఇదివరకు ఈ రికార్డ్ భారత్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉండేది. అతడు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అప్పటికి హిట్‌మ్యాన్ వయసు 37 సంవత్సరాల 331 రోజులు. తాజాగా రజా ఈ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. రోహిత్‌ను మాత్రమే కాకుండా సికందర్ పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను కూడా అధిగమించాడు. టీ 20 ప్రపంచ కప్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న రెండో పెద్ద వయస్కుడిగా నిలిచాడు. ఈ జాబితాలో రజా కంటే శ్రీలంక మాజీ స్టార్ క్రికెటర్ సనత్ జయసూర్య (39 సంవత్సరాల 345 రోజులు) మాత్రమే ముందున్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, శ్రీలంకతో జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 179 పరుగుల లక్ష్యాన్ని 19.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# గౌరవప్రదంగా వీడ్కోలు పలికిన కోచ్ జోనాథన్ ట్రోట్

ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌ను ప్రపంచ వేదికపై ఓ శక్తివంతమైన జట్టుగా నిలబెట్టిన కోచ్ జోనాథన్ ట్రోట్ తన పదవీకాలాన్ని ముగించారు. టీ20 ప్రపంచ కప్ 2026లో ఆఫ్ఘనిస్తాన్ ప్రయాణం గ్రూప్ దశలోనే ముగిసినప్పటికీ.. కెనడాపై గెలుపుతో గౌరవప్రదంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రోట్ తన మనసులోని మాటలను పంచుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు.తను కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడం వెనుక ఉన్న కథను జోనాథన్ ట్రోట్ గుర్తుచేసుకున్నారు. "నిజానికి ఈ పదవి నాకంటే ముందు నా సహచరుడు గ్రాహం థోర్ప్‌కు దక్కాల్సింది. కానీ ఆయన ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ బాధ్యత తీసుకోలేకపోయారు. అలా అదృష్టవశాత్తూ 2022లో ఈ అవకాశం నా తలుపు తట్టింది. దాన్ని నేను పూర్తి ఉత్సాహంతో స్వీకరించాను. ఈ నాలుగేళ్ల ప్రయాణం నా జీవితంలో మర్చిపోలేనిది" అని జోనాథన్ ట్రోట్ పేర్కొన్నారు.మైదానంలో విజయాల కంటే, ఆటగాళ్ల వ్యక్తిగత జీవితాల్లో వచ్చిన మార్పులే తనకు ఎక్కువ సంతృప్తిని ఇచ్చాయని ట్రోట్ అన్నారు. "ఈ క్రికెట్ ద్వారా ఆటగాళ్లు తమ కుటుంబాల తలరాతలను మార్చుకోవడాన్ని దగ్గర నుంచి చూశాను. వారి జీవితాల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల్లో నేను ఒక చిన్న భాగం కావడం నాకు దక్కిన గొప్ప గౌరవం. నేను ఈ ఆటను ఎంతలా ప్రేమిస్తున్నానో నా ఆటగాళ్లకు అర్థమైందని భావిస్తున్నాను." అని భావోద్వేగానికి గురయ్యారు.ప్రస్తుత ప్రపంచకప్ ప్రదర్శనపై స్పందిస్తూ.. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌ను ఆయన ప్రస్తావించారు. "దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మేము దురదృష్టవశాత్తూ ఓడిపోయాం. ఒకవేళ ఆ మ్యాచ్ గెలిచి ఉంటే సూపర్-8 సమీకరణాలు మరోలా ఉండేవి. ఏదేమైనా భవిష్యత్తులో ఈ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. జోనాథన్ ట్రోట్ కోచ్‌గా ఉన్న సమయంలోనే ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ స్వర్ణ యుగాన్ని చూసింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లను ఓడించి సంచలనం సృష్టించింది. 2024 టీ20 ప్రపంచకప్‌లోఆస్ట్రేలియాపై చారిత్రాత్మక విజయం సాధించి తొలిసారి సెమీఫైనల్‌కు చేరింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రశ్రేణి జట్లను ఓడించి ప్రపంచ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.వచ్చినప్పుడు ఒక విదేశీయుడిగా వచ్చిన జోనాథన్ ట్రోట్, వెళ్లేటప్పుడు ప్రతి ఆఫ్ఘన్ క్రికెట్ అభిమాని గుండెల్లో ఒక హీరోగా నిలిచిపోయారు.



# పెద్ద జట్లకు జింబాబ్వే వార్నింగ్ బెల్స్!

క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఒకప్పుడు పసికూనగా భావించిన జట్టు ఏకంగా ప్రపంచ విజేతలకే చుక్కలు చూపిస్తుంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో సరిగ్గా ఇదే సీన్ రిపీట్ అవుతోంది. గ్రూప్ స్టేజ్ మ్యాచులు మొదలైనప్పుడు జింబాబ్వే జట్టు సూపర్ 8కి వెళ్తుందని ఎవరు కూడా అంచనా వేసి ఉండరు. కానీ ఎవరి అంచనాలకు అందకుండా ఆ జట్టు అత్యుత్తమ క్రికెట్ ఆడుతూ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో జింబాబ్వే జట్టు చూపించిన కసి, పోరాట పటిమ చూస్తుంటే ఇప్పుడు పెద్ద జట్లకు కూడా వణుకు మొదలైంది. అంతా అయిపోయింది! అనుకున్న కథను మళ్లీ మొదటి నుంచి రాస్తూ, సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్న ఆ జట్టు ప్రస్థానం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో గత కొన్ని ఏళ్లు చాలా ఇబ్బందికరంగా సాగాయి. ముఖ్యంగా 2024 టీ20 వరల్డ్ కప్‌కు కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం ఆ జట్టు అభిమానులను తీవ్రంగా కలిచివేసింది.



# అంతర్జాతీయ క్రికెట్‌కు నవనీత్ ధలివాల్ గుడ్‌బై!

టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ దశ ముగియడంతో అనేక జట్ల ప్రయాణం ముగిసింది. ఈ క్రమంలో కెనడా క్రికెట్ చరిత్రలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ క్రికెటర్, మాజీ కెప్టెన్ నవనీత్ ధలివాల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. గురువారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్ జట్టుతో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ తర్వాత ఆయన తన 11 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికాడు.37 ఏళ్ల నవనీత్ ధలివాల్ కెనడా తరపున టీ20 అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తన కెరీర్లో 48 టీ20 మ్యాచ్‌ల్లో 1305 పరుగులు సాధించాడు. కేవలం బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా కూడా ఆయన జట్టును సమర్థవంతంగా నడిపించాడు. ఆయన నాయకత్వంలో కెనడా 29 టీ20ల్లో ఏకంగా 21 విజయాలను అందుకోవడం విశేషం.నవనీత్ ధలివాల్ తన కెరీర్‌లోని మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు.






## గన్నవరం విమానాశ్రయంలో జగన్ తో సినీ నటుడు బ్రహ్మానందం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం కలిశారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో ఈ అరుదైన కలయిక చోటు చేసుకుంది. బెంగళూరుకు వెళ్లేందుకు జగన్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ఒక పని మీద గన్నవరం చేరుకున్న బ్రహ్మానందం ఎయిర్ పోర్టులోనే ఉన్నారు. ఇద్దరూ ఒకరికొకరు తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు. బ్రహ్మానందం యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి జగన్ అడిగి తెలుసుకున్నారు. వీరి కలయికకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మానస వారణాసి అదృష్టం

వెండితెరపై హీరోయిన్ గా కనిపించాలంటే అందం ఒక్కటే వుంటే సరిపోదు .. అదృష్టం కూడా ఉండాలి. ఎందుకంటే ఎంతటి గ్లామర్ ఉన్నప్పటికీ .. టాలెంట్ ఉన్నప్పటికీ .. స్టార్ డమ్ దక్కడం అంత తేలికగా జరగదు. చాలామంది హీరోయిన్స్ తమ సినిమా హిట్ అయితే చాలు, తమ మార్కెట్ .. పారితోషికం పెరిగిపోతుందని అనుకుంటారు. కానీ సినిమా హిట్ అయినా ఒక్కోసారి ఆ క్రెడిట్ ఎవరి ఎకౌంటులోకో వెళ్లిపోతూ ఉంటుంది. అందుకే అంటారు అదృష్టం కూడా ఉండాలని. హీరోయిన్స్ ఒకప్పటి మాదిరిగా తెరపై ఎక్కువ కాలం పాటు రాజ్యం చేసే పరిస్థితి లేదు. అందువలన ప్రతి సినిమా వాళ్లకి చాలా విలువైనదిగానే కనిపిస్తూ ఉంటుంది. హిట్ అయిన సినిమాతో మరింత పాప్యులర్ కావాలనే కోరుకుంటూ ఉంటారు. అయితే ఒక్కోసారి మొదటి ప్రయత్నం నిరాశపరిచినా, రెండో ప్రయత్నంతో దశ తిరిగిపోతూ ఉంటుంది. అలాంటి అందాల నాయికల జాబితాలో తాజాగా మానస వారణాసి పేరు కూడా చేరిపోయింది.మానస వారణాసి తెలంగాణ అమ్మాయి. అనేక అందాల పోటీలలో బహుమతులు గెలుచుకున్న నాజూకు నాయిక. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తరువాత అంతా ఈ బ్యూటీని గురించే మాట్లాడుకుంటున్నారు. పొన్నాగి పూలతో పోతబోసినట్టు .. తామర రేకులతో రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరి పేరు ఇప్పుడు యూత్ జపించే మధురమైన మంత్రమైపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ లో గట్టిపోటీలేదు. ఇలాంటి సమయంలో ఎంట్రీ ఇవ్వడం ఈ భామకి కలిసొచ్చే విషయం. యంగ్ హీరోలంతా తమ ప్రాజెక్టుల కోసం ఇప్పుడు ఈ బ్యూటీని రికమెండ్ చేస్తున్నట్టుగా టాక్. సౌందర్యానికి సరైన అర్థంలా కనిపించే మానస వారణాసి, మున్ముందు మరెన్ని మహిమలు చేస్తుందో చూడాలి.





## చెన్నై నగరాన్ని చాలా మిస్ అవుతున్నాను : ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను పుట్టి పెరిగిన చెన్నై నగరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు తన బాల్యం అక్కడే గడిచిందని, అప్పుడప్పుడు ఆ నగరాన్ని చాలా మిస్ అవుతుంటానని తెలిపారు.ఇటీవల హిట్టయిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందంతో ప్రభాస్ ముచ్చటించారు. ఈ సినిమాలో సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించారు. సినిమా కథలో ఎక్కువ భాగం చెన్నై నేపథ్యంలో సాగుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్.. "మీరు చెన్నై నుంచి ఇక్కడికి వచ్చారని విన్నాను. చెన్నై గురించి మీకేం గుర్తుంది?" అని ప్రభాస్‌ను అడిగారు.దీనికి ప్రభాస్ బదులిస్తూ, "నేను పుట్టింది అక్కడే. చెన్నైలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నాను. హైదరాబాద్ వచ్చాక తమిళం దాదాపు మర్చిపోయాను. కానీ, రాజు మాస్టర్, ప్రభు మాస్టర్ వంటి వారితో పాటు తెలుగు పరిశ్రమలో పనిచేసే చాలా మంది టెక్నీషియన్లు తమిళులే. వారితో మాట్లాడుతూ ఉండటం వల్ల నా తమిళం మళ్లీ మెరుగైంది. ఇప్పటికీ చెన్నై వెళ్లినప్పుడు డాన్ బాస్కో స్కూల్ ను చూస్తుంటాను. ఆ నగరం నాకెంతో ఇష్టం" అని తన జ్ఞాపకాలను పంచుకున్నారు.

'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై అజయ్ కుమార్ రాజు నిర్మించగా, యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న ఒక జంట కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది.

## 'కాక్ టెయిల్ 2'లో రష్మిక పాత్రపై వైరల్ న్యూస్



వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు.

బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మిక-కృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు. విభిన్న పాత్రలతో తన మల్టీటాలెంట్‌ను నిరూపించుకుంటున్న రష్మికకు, ఈ 'కాక్‌టెయిల్ 2' బాలీవుడ్‌లో మరో పెద్ద బ్రేక్ ఇస్తుందేమో చూడాలి.


## శ్రీ విజయ వారాహి చిత్రం ప్రారంభం



ఆర్యా హీరోగా పోలూ రు కృష్ణ దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. శ్రీ విజయ వారాహి మూవీస్ బ్యానర్ పై మురుకుంట్ల అరవింద్, విజయ భారతి నిర్మిస్తున్న ఈ కొత్త చిత్రం గురువారం పూజా కార్యక్రమాలతో ఘనం గా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి దశరథ్ క్లాప్ కొట్టారు. నిర్మాత విజయ భారతి కెమెరా స్విచాన్ చేయగా, నిర్మాతలు టీంకు స్క్రిప్ట్ అందజేశారు. మూవీ యూనిట్ అందరూ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రంలో దశరథ్, వాసుకి, ఆడుకలం నరేన్, సమ్మిట గాంధీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మార్చి మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మూవీ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత మురుకుంట్ల అరవింద్ మాట్లాడుతూ "మా అబ్బాయి ఆర్యా మొదటి సినిమాకి కృష్ణ చెప్పిన కథ బావుంటుందని అనిపించింది. చాలా అద్భుతమైన కథ ఇది.

## విరోధం పెట్టుకొని బతకలేవు... పట్టుదల వదిలేయ్... టాక్సిక్ టీజర్ విడుదల

'టాక్సిక్' అనే చిత్రంలో రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాకు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తుండగా కెవిఎన్ ప్రొడక్షన్‌లో నిర్మిస్తున్నారు. యశ్ పక్కన ఐదు హీరోయిన్లు నటిస్తున్నారు. గంగా పాత్రలో నయనా తారా, నదియా పాత్రలో కియారా అద్వానీ, ఎలిజబెత్‌గా హ్యూమా ఖురేషీ, రెబెకాగా తారా సుతారియా, మెలిసాగా రుక్మిణి వసంత్, రాయ్ పాత్రలో యశ్ నటిస్తున్నారు. టాక్సిక్ అనే సినిమా' ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ఉప శీర్షికను యాడ్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. 'ఈ సారి యుద్ధం వేరు... వాళ్ల కుతాంత్రాలు వేరు... అందరితో విరోధం పెట్టుకొని బతకలేవు, పట్టుదల వదిలేయ్' అనే డైలాగ్ మోస్ట్ వైలెంట్‌గా అనిపించింది. మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com